సాక్షి 24|7
తూర్పుగోదావరి
బుధవారం 3-1-2018



ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు



పిఠాపురంలో టీడీపీలోని రెండు వర్గాల బాహాబాహీ

జగడాల జన్మభూమి

- జన్మభూమిలో జనం గగ్గోలు
- జిల్లా వ్యాప్తంగా నిరసనలు
- అధికారులు, అధికార పార్టీ నేతలను నిలదీసిన ప్రజలు
- పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు
- పోలీసు బందోబస్తు మధ్య సభలు

ఊహించిందే జరిగింది. నిఘా వర్గాలకొచ్చిన సమాచారం వాస్తవమైంది. నాలుగో విడత జన్మభూమి కార్యక్రమానికి తొలి రోజే నిరసనలు ఎదురయ్యాయి. ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైంది. సమస్యల పరిష్కారంలో, సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నది తేటతెల్లమైంది. దీంతో జన్మభూమి కాస్తా జగడాల భూమిగా మారిపోయింది. పోలీసు బందోబస్తు మధ్య 'మమ' అనిపించి సభలను ముగించేశారు.

సాక్షి ప్రతినిధి, కాకినాడ :

గడిచిన మూడేళ్లుగా జరిగిన జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు అతీగతీ లేదు. వాటిని కనీసం పట్టించుకోలేదు. పరిష్కారం చేయనప్పుడు గ్రామసభలెందుకు ... మళ్లీ మళ్లీ అర్జీలు తీసుకోవడమెందుకు...ఎందుకిలా మోసగిస్తున్నారంటూ ప్రజలు పెద్ద ఎత్తున నిలదీశారు. అధికారులు, అధికార పార్టీ నేతలతో వాగ్వాదానికి దిగారు. రుణమాఫీ చేయలేదు... పింఛను ఇవ్వలేదు...రేషన్ కార్డు మంజూరు చేయలేదు... కొత్త ఇళ్ల ఊసే లేదు... బంగారు తల్లి పథకంతో లబ్ధి చేకూరడం లేదు... కొత్తగా పట్టాలు ఇవ్వలేదు సరికదా గతంలో ఇచ్చిన పట్టాలు రద్దు చేయడమేంటి?... రేషన్ డిపోల్లో - మిగతా 2లో

జన్మభూమి కమిటీలపై ధ్వజం

పిఠాపురం మున్సిపాల్టీ 20వ వార్డులో నిర్వహించిన జన్మభూమిలో టీడీపీకి చెందిన కార్యకర్త లోవరాజు అధికారులను, మున్సిపల్ చైర్మన్ గంథం చిన్నారావును జన్మభూమి కమిటీ సభ్యులెవరు? ఏ సమస్యా పరిష్కారం కావడంలేదంటూ నిలదీశారు. దీంతో టీడీపీలోని రెండు వర్గాల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. అనంతరం వచ్చిన ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ జన్మభూమి కమిటీ సభ్యులు ఎవరూలేరని, జన్మభూమి కమిటీ రద్దయిందని, సమస్య ఏదైనా ఉంటే తన వద్దకు తీసుకురావాలని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

గృహ నిర్మాణానికి రూ.24 వేల కోట్లు



తొండంగి మండలంలోని జన్మభూమి గ్రామసభలో లబ్ధిదారులకు చెక్కులు, రేషన్, కార్మిక బీమా కార్డులను అందజేస్తున్న మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, కలెక్టర్ కార్తికేయ మిశ్రా తదితరులు

-2లో

పీత... ఆంధ్రా టూ అమెరికా..!



- సిరులు పండిస్తున్న పీతల వేట
- విదేశాలకు ఎగుమతిలో కీలకపాత్ర పోషిస్తున్న పీతలు
- పాడవకుండా ఉడకబెట్టి ఎగుమతి -2లో

జగడాల జన్మభూమి

▶ మొదటి పేజీ తరువాయి

కిరోసిన్ నిలిపేస్తారా? జన్మభూమి కమిటీల ఆగడాలేంటి? ఇలా రకరకాలుగా ప్రజల సమస్యలను, ప్రశ్నలను సంధిస్తూ అధికారులను, అధికార పార్టీ నేతలను ఉక్కిరిబిక్కిరి చేశారు. సమాధానం చెప్పేవరకూ సభ నడపనీయమని అడ్డుకున్న సందర్భాలు కనిపించాయి. మేలు చేయని సభలెందుకని నిలదీసిన ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో సమాధానం చెప్పుకోలేక అర్ధంతరంగా ముగించేశారు.

ఎమ్మెల్యేను నిలదీసిన రైతులు

రైతు రుణాలు మాఫీ కాలేదని, విడతలవారీగా రుణమాఫీ చేస్తామన్నారు..ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లయినా రుణమాఫీ కాలేదని రాజానగరం మండలం సీతారామపురంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్‌ను రైతులు అడబాల చినబాబు, అడబాల వీర్రాజు తదితరులు నిలదీశారు.

చింతూరులో లంచాలపై నిలదీత

అప్పుచేసి ఇళ్లు కట్టుకుంటుంటే వాటికి బిల్లులు మంజూరు చేసేందుకు హౌసింగ్ అధికారులు లంచం అడుగుతున్నారని చింతూరు మండలం చిడుమూరులో జరిగిన జన్మభూమి సభలో లబ్ధిదారులు చిడుమూరుకు చెందిన కారం సుబ్బయ్య, బొక్కిలి నాగేశ్వరరావు ఆరోపించారు. రేషన్ షాపుల్లో కిరోసిన్ నిలిపివేయడంపై మహిళలు శాపనార్థాలు పెట్టారు.

రాయవరంలో పచ్చ నేతల జోక్యంపై గొడవ

రాయవరం మండలం నదురుబాద జన్మభూమి గ్రామసభలో మండల టీడీపీ అధ్యక్షుడు కొవ్వూరి రాజగోపాలరెడ్డి ప్రభుత్వ పథకాలను పొగుడుతూ నవరత్నాలను విమర్శించారు. దీనిపై వైఎస్సార్‌సీపీ నాయకులు సర్పంచి జామి సీతారామాంజనేయులు, ఎంపీటీసీ సిరిపురపు శ్రీనివాస్ అడ్డుకుని రాజగోపాలరెడ్డిని ఏ హోదాతో అనుమతించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాలుగేళ్లలో చేసిందేమిటి?

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి అని గొప్పలు చెప్పుకోవడమే తప్ప నాలుగేళ్లలో చేసేందేమీ లేదని పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులోని ఎస్సీపేట వాసులు మండిపడ్డారు. నాలుగేళ్లుగా శ్మశానవాటిక అభివృద్ధి చేయాలని కోరుతున్నా పట్టించుకున్న నాథుడే లేరని స్థానిక పెద్దలు నేకూరి ప్రసాద్, తాతపూడి సాల్మన్‌రాజు, గాలింక నాగేశ్వరరావు, గంధం రాజేంద్ర తదితరులు మండిపడ్డారు.

కరపలో పట్టాల రగడ...

కరప మండలం అరట్లకట్టలో ఇళ్ల స్థలాల పట్టాలు అనర్హులకు ఇచ్చారని అధికారులను స్థానికులు చోడగం సూరిబాబు, యాసలపు శ్రీలక్ష్మి, దొంగ మంగయ్యమ్మ, కంజర్ల సాయి కుమారి నిలదీశారు. ఎమ్మెల్యే దొమ్మేటి వెంకటేశ్వర్లు గతంలో ఇచ్చిన పట్టాలను ఎందుకు రద్దు చేశారని నిలదీశారు.

ఏజెన్సీ గంగవరంలో గగ్గోలు

ఎస్సీ,బీసీలకు గృహ నిర్మాణ పథకాలు మంజూరు కావడంలేదని, అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు అందడం లేదని, గత జన్మభూమిలో పెట్టుకున్న అర్జీలు ఏ మేరకు పరిష్కరించారంటూ నెల్లిపూడి మాజీ ఎంపీటీసీ కల్లెం ప్రభాకర్, నాయకులు అప్పలరాజు, మాడెం కుమార్, తాతపూడి ప్రకాష్, మాగంటి శ్రీను తదితరులు ప్రత్యేక అధికారులను నిలదీశారు. గంగవరం మండలం నెల్లిపూడి గ్రామంలో పింఛన్లు మంజూరు చేయాలని, రుణాలు విడుదల చేయాలని గిరిజనులు అధికారులను చుట్టుముట్టారు.



ఈ వృద్ధుడికి పింఛన్ ఎందుకు ఇవ్వడం లేదని ఎంపీడీఓను నిలదీస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

బంగారుతల్లిని బతికించండి: ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆడపిల్ల కన్న ప్రతి తల్లికి ఆర్థిక ఆసరా కోసం గత ప్రభుత్వం అమలు చేసిన బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరించాలని కొత్తపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొత్తపేట మండల పరిధిలోని కండ్రిగ గ్రామ సభలో జరిగిన జన్మభూమి సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాదిగా ఎదురుచూస్తున్న రేషన్‌కార్డు దరఖాస్తుదారులు అందరికీ కార్డులు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు.

పీత... ఆంధ్రా టూ అమెరికా..!

పిఠాపురం: ఆంధ్రా టు అమెరికాకు పీతలు పరుగులు తీస్తున్నాయి. మత్స్య సంపద మాదిరిగా పీతలు ఎక్కువ కాలం నిల్వ ఉండవు. అవి దొరికిన కొన్ని గంటలలోపే వండకపోతే నీరుగారిపోయి తినడానికి పనికిరాకుండా పోతాయి. అందుకే చేపల మాదిరిగా వాటిని ఎక్కువ దూర ప్రాంతాలకు ఎగుమతి చేయడం సాధ్యమయ్యేది కాదు. ఐస్‌లో వేసి ప్యాకింగ్ చేసినా దూరప్రాంతానికి వెళ్లేసరికి అవి పాడైపోతాయి. కానీ ఇప్పుడు కొన్ని గంటలు కాదు ఏకంగా నెలల తరబడి నిల్వ చేసి ఇతర రాష్ట్రాలకే కాదు ఏకంగా విదేశాలకే ఎగుమతి చేస్తున్నారు. ఓ విధంగా చెప్పాలంటే మత్స్య సంపద ద్వారా వచ్చే విదేశీమారక ద్రవ్యంలో ముఖ్యపాత్ర పీతలు పోషించే స్థాయికి ఎగుమతులు పరుగులు తీస్తున్నాయి.

భారతదేశంలో మత్స్య సంపద ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌ది ఐదో స్థానం. ఏటా మన రాష్ట్రంలో సుమారు 2.64 లక్షల టన్నుల మత్స్య సంపదను ఉత్పత్తి చేస్తున్నారు. భారతదేశంలో మత్స్య సంపద ఎగుమతుల ద్వారా రూ. 9 వేల కోట్ల ఆదాయం లభిస్తుండగా దానిలో 33 శాతం అనగా సుమారు రూ.3 వేల కోట్ల ఆదాయం ఒక్క ఆంధ్రప్రదేశ్ ద్వారానే లభిస్తుంది. రాష్ట్రంలో 1269 మెకనైజ్డ్ బోట్లు, 9,523 మోటారు బోట్లు, 14,912 ఇంజిను బోట్లు అధికారిక లెక్కల ప్రకారం చేపల వేట సాగిస్తున్నాయి. గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్ (జీడీపీ) మెరైన్ ఆక్వా ద్వారా విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల మేర తీరప్రాంతం విస్తరించి ఉండగా తొమ్మిది జిల్లాల్లో తీరప్రాంత విస్తరించి ఉంది. దీనిలో 508 కోస్తా గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో సుమారు 5.10 లక్షల మంది చేపల వేట ద్వారా జీవనం సాగించే మత్స్యకారులున్నారు. 271 తీరప్రాంత మత్స్య వ్యాపార కూడళ్లున్నాయి. వీటి ద్వారా వేలకోట్ల రూపాయలు మత్స్యవ్యాపారం జరుగుతుంది. జిల్లాలో తీర ప్రాంతాల్లో సుమారు 55 వేల మంది మత్స్యకారులు జీవిస్తుండగా 425 మెకనైజ్డ్ బోట్లు, 1252 ఫైబర్ బోట్లు, 3200కుపైగా సంప్రదాయ పడవలు అధికార లెక్కల ప్రకారంగా ఉండగా, అనధికారికంగా మరో వెయ్యికిపైగా బోట్లు, తెప్పలపై మత్స్యకారులు నిత్యం వేటసాగిస్తుంటారు.

ప్రతినిత్యం కాకినాడ హార్బర్‌తోపాటు జిల్లాలోని వివిధ తీర ప్రాంతాల నుంచి మత్స్య సంపద ఎగుమతులు చేస్తున్నారు. ఇప్పటి వరకు చేపలు మాత్రమే అధికశాతం ఎగుమతుల్లో ప్రధానపాత్ర పోషించగా వాటి స్థానంలో పీతలు చేరుకున్నాయి. జిల్లాలో సముద్ర పీతలకు మంచి గిరాకీ ఏర్పడింది. వాటిలో పచ్చపీత, మండపీత, జీలాపీత, చుక్క పీతలు వంటి రకాలకు మరింత గిరాకీ పెరుగుతోంది. ప్రతీ రోజు జిల్లాలోని తీరప్రాంతాల నుంచి సుమారు 20 నుంచి 25 టన్నుల పీతలు ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, మలేషియా, థాయిలాండ్ వంటి దేశాలకు ఇక్కడి జీలా పీతలు ఎగుమతి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల్లో మాత్రమే అధికంగా లభ్యమయ్యే ఈ పీతలు కేజీ రూ.350 నుంచి రూ.500 వరకు పలుకుతుండగా విదేశాల్లో వీటి ధర కేజీ రూ.5 వేలు (ఇక్కడి కరెన్సీ ప్రకారం)పలుకుతోందని వ్యాపారులు చెబుతున్నారు.



పీతలను ఉడకబెడుతున్న వ్యాపారులు



ఉడకబెట్టిన పీతలు

ఉడకబెట్టి ఎగుమతి...

గతంలో ఐస్ వేసి ఎగుమతులు చేసేవారు. నాణ్యతగా ఉండక పోవడంతో ఎగుమతులు అతి తక్కువ స్థాయిలో జరిగేవి. ప్రస్తుతం పీతలను ఉడకబెట్టడం ద్వారా అవి ఎక్కువ కాలం పాడవకుండా నాణ్యతగా ఉండడంతో కాకినాడ నుంచి ముంబయికి ప్రత్యేక కంటైనర్లలో తరలించి విమానాలలో ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

పీతల ఎగుమతులు పెరిగాయి

గతంలో కంటే పీతల ఎగుమతులు బాగా పెరిగాయి. పీతలు చనిపోతే తొందరగా పాడవుతాయి...అందుకే అవి ఎక్కువ సమయం నిల్వ ఉండేవికాదు. ఐస్‌లో వేసినా ఎక్కువ శాతం పాడవుతుండేవి. ఉడకబెట్టి ప్యాకింగ్ చేయడంతో పీతలు ఎక్కువ కాలం నిల్వ ఉండి నాణ్యతగా ఉంటాయి. అందువల్లే విదేశాల్లో వీటికి గిరాకీ పెరిగింది. చెరువులలో పెంచే పీతల కంటే సముద్రంలో లభించే పీతలకే గిరాకీ ఎక్కువగా ఉంటుంది.

– వాసరావు, మత్స్యశాఖ ఏడీ, కాకినాడ

బలహీన వర్గాల గృహ నిర్మాణానికి రూ.24వేల కోట్లు

- విశాఖ– కాకినాడ తీర ప్రాంతంలో ఆరు లైన్ల రహదారి
- ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు

తొండంగి (తుని): రాష్ట్రంలో బలహీనవర్గాలకు చెందిన ప్రజలకు గృహనిర్మాణం కోసం రూ.24 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మంగళవారం తొండంగి మండలం వేమవరం గ్రామంలో జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు 1.54 లక్షల ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో రూ.24వేల కోట్లు నిధులు కేటాయించామన్నారు. అదే విధంగా కాకినాడ నుంచి విశాఖపట్నంల మధ్య ఆరు లైన్ల రహదారిని నిర్మించనున్నామని, దీనికి సంబంధించి సర్వే చేస్తున్నారని వివరించారు. కోస్తా ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తీరప్రాంతంపై దృష్టి సారించామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో సీసీరోడ్లు నిర్మిస్తామని చెప్పారు. కోస్తాలో స్పెషల్ ఎకనామిక్ జోన్ పరిధిలో కాలుష్యం లేని పరిశ్రమల ఏర్పాటును పరిశీలిస్తున్నామన్నారు. కత్తిపూడి నుంచి ఒంగోలు వరకూ రూ.15 వేల కోట్లుతో రహదారుల నిర్మాణ పనులు చేపడతామన్నారు. అదే విధంగా డ్వాక్రా, రైతురుణాల మాఫీ కూడా విడతలుగా జరుగుతుందన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రూ.10.50 కోట్లు విలువైన చెక్కును అందజేశారు. చంద్రన్న బీమా కార్డులు, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, తుని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు, యనమల శివరామకృష్ణన్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పతి కోసం సతి ఆందోళన..

- ఇంటికి తాళం వేసి వెళ్లిపోయిన భర్త, అత్త
- ఇంటి వద్దే నిరసన వ్యక్తం చేస్తున్న కోడలు శ్రీలత
- బాధితురాలికి మద్దతు పలికిన వైఎస్సార్ సీపీ నేతలు జక్కంపూడి విజయలక్ష్మి, ఆకుల వీర్రాజు



కొంతమూరులో తాళం వేసిన అత్త ఇంటి వద్ద తల్లిదండ్రులతో నిరసన వ్యక్తం చేస్తున్న శ్రీలలిత



కొంతమూరులో కోడలు, అత్తలతో చర్చలు జరుపుతున్న జక్కంపూడి విజయలక్ష్మి, ఆకులవీర్రాజు తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: తన భర్తను కాపురానికి పంపాలంటూ రెండు రోజులుగా రూరల్ మండలంలోని కొంతమూరులో ఓ యువతి చేస్తున్న నిరసన మంగళవారం కూడా కొనసాగింది. కొంతమూరు గ్రామంలో హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన శ్రీలలిత తన భర్త అంబటిపూడి రవీంద్రను కాపురానికి పంపాలంటూ నిరసన వ్యక్తం చేస్తోంది. ఇంటి వరండాలో తల్లితో పాటు నిరసన వ్యక్తం చేస్తున్న శ్రీలలితను సోమవారం రాత్రి రాజానగరం మండలంలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న అత్త యశోద, భర్త రవీంద్ర గేటు బయటకు తోసేశారు. పక్కింటిలో ఆశ్రయం ఉన్న శ్రీలలిత ఉదయం లేచి చూసేసరికి అత్త యశోద, భర్త రవీంద్రలు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. దీంతో మంగళవారం తాళం వేసి అత్తవారి ఇంటి వద్దే ఆమె నిరసనను కొనసాగించింది. తనకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ఉంటానని స్పష్టం చేసింది. పెళ్లి సమయంలో రూ.ఐదు లక్షల కట్నంతోపాటు, రిసెప్షన్‌కు మొత్తం సుమారు రూ.15లక్షలను తన తల్లిదండ్రులు ఖర్చు చేశారనన్నారు. తాను సొమ్ముల కోసం నిరసన తెలపడం లేదని, తన భర్త తనను ఏలుకుంటే సరిపోతుందని అంతకన్నా తనకేమి వద్దని కన్నీటి పర్యంతమవుతోంది. పుట్టింటిలో విడిచి పెట్టి ఏడాదవుతున్నా తన భర్త పట్టించుకోకపోవడంతో తల్లిదండ్రులు దిగులు చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం జరిగే వరకు తాను ఇక్కడే ఉంటానని, తనకు న్యాయం చేయాలని శ్రీలలిత వేడుకుంటోంది. శ్రీలలితకు ఎంప్లాయీస్ కాలనీ వాసులు, పలు మహిళా సంఘాలు మద్దతు ప్రకటించి ఆమెకు న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తామని తెలిపారు. శ్రీలలిత అత్త, భర్తల తీరును తీవ్రంగా ఖండించారు.

శ్రీలలితకు మద్దతుగా వైఎస్సార్ సీపీ నేతలు

కొంతమూరులో భర్త ఇంటి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న శ్రీలలితకు మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, పార్టీ రూరల్ కో ఆర్డినేటర్ ఆకులవీర్రాజు, బ్రహ్మణ సంఘాల నేతలు మద్దతు తెలిపారు. అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి ఆదేశాలు మేరకు సంఘటన ప్రాంతానికి వచ్చిన షీ టీం సభ్యులు తాళం వేసి వెళ్లిపోయిన ఆమె అత్త యశోదను అక్కడికి రప్పించారు. అత్త యశోద, కోడలు శ్రీలలితతో జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడారు. గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అత్త యశోద మాట్లాడుతూ తమకు ఏ పాపం తెలియదని, కోడలిని పలు మార్లు ఇంటికి పిలిచినా రాలేదని, ఇప్పుడు అనవసరంగా రాద్ధాంతం చేస్తోందని వాపోయింది. తన కుమారుడు ఎక్కడున్నాడో తెలియదని పేర్కొంది. కోడలిని ఇంటిలో ఉంచుకోమని జక్కంపూడి విజయలక్ష్మి సూచించగా తన కుమారుడు లేకుండా ఏవిధంగా ఇంటిలో పెట్టుకుంటానని సమాధానం ఇచ్చింది. అయితే జక్కంపూడి ఇరు వర్గాల మధ్య జరిపిన చర్చలతో ఈ సమస్య ఓ కొలిక్కివచ్చినట్టు తెలిసింది. బ్రహ్మణసంఘం జిల్లా అధ్యక్షుడు కలగాప్రభాకర్, బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యమజాల నరసింహామూర్తి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి భమిడిపల్లిబాబు, న్యాయవాది లీల, వైఎస్సార్ సీపీ నాయకులు యామన రామకృష్ణగౌడ్, వంకా సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అధికారికి రెండేళ్ల జైలు శిక్ష

రాజమహేంద్రవరం క్రైం: లంచం తీసుకుంటూ పట్టుబడిన అవినీతి అధికారికి ఏసీబీ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. రాజమహేంద్రవరం ఏసీబీ రేంజ్ డీఎస్పీ ఎం. సుధాకరరావు కథనం ప్రకారం.. 2007 సెప్టెంబర్ 17న జిల్లా స్కూల్స్ ఎడ్యుకేషన్ రీజనల్ డైరెక్టర్ (కాకినాడ) ఆదిరెడ్డి వెంకటరమణ, మలికిపురానికి చెందిన టీఎస్ రాజు మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ దెందుకూరి రామలింగేశ్వరరాజు నుంచి రూ.ఐదు వేలు లంచం తీసుకుంటుండగా రాజమహేంద్రవరం ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంకటరమణపై కేసు నమోదు చేసి విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణ చేయగా, ముద్దాయి ఆదిరెడ్డి వెంకట రమణ లంచం తీసుకున్నట్టు నేరం రుజువు కావడంతో ఏసీబీ కోర్టు జడ్జి వెంగయ్య తీర్పునిస్తూ నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష తో పాటు రూ.20 వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలల జైలు శిక్ష విధిస్తు మంగళవారం తీర్పు ఇచ్చారు.

గిరిజన యువకుడి అనుమానాస్పద మృతి



సూర్యప్రకాశరావు మృతదేహం వద్ద రోధిస్తున్న బంధువులు

రంపచోడవరం: రంపచోడవరం మండలం ఊట్ల గ్రామానికి చెందిన గిరిజన యువకుడు బేలం సూర్యప్రకాశరావు(30) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సొంత గ్రామం ఏజెన్సీ ఊట్ల గ్రామమైనా, గోకవరం శ్రీనివాస థియేటర్ వెనుక వైపు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నాడు. ఇతడికి రంపచోడవరం మండలం ఊట్ల గ్రామానికి చెందిన బేలం దివ్యకుమారితో ఏడేళ్ల క్రితం వివాహమైంది. సూర్యప్రకాశరావు ఉద్యోగం లేకుండా ఖాళీగా ఉంటున్నాడు. భార్యాభర్తలిద్దరూ గోకవరంలో సూర్యప్రకాశరావు తల్లిదండ్రుల ఇంటి వద్ద నివాసం ఉంటున్నారు. పనుల నిమిత్తం తల్లిదండ్రులు, భార్య, కుమార్తెతో కలిసి 20 రోజులు క్రితం హైదరాబాద్ వెళ్లారు.కొద్ది రోజుల క్రితం మృతుడు ఒక్కడే గోకవరం వచ్చేశాడు.

ఆదివారం హైదరాబాద్ ఫోన్ చేసి గోకవరం ఎప్పుడు వస్తున్నారని భార్య దివ్యతో మాట్లాడాడు. వారు సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయల్దేరి సాయంత్రం ఇంటికి వచ్చే సరికి సూర్యప్రకాశరావు మృతి చెంది ఉన్నాడు. అయితే మృతదేహాన్ని ఊట్ల గ్రామానికి తీసుకురావడంతో స్థానిక గిరిజనులు అంత్యక్రియలు చేసేందుకు అడ్డుకున్నారు. మృతి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. దీంతో భార్య గోకవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ కేసు

అయినవిల్లి (పి.గన్నవరం): దళిత యువకుడిని గాయపరిచిన కేసులో ఇద్దరిపై, ఆందోళనకారులపై లారీతో తొక్కిస్తానని బెదిరించిన మరో వ్యక్తి పై మంగళవారం మొత్తం ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్టు ఎస్సై షేక్ జానీ బాషా తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం వీరవల్లిపాలెం దళితపేటకు చెందిన తోట సురేష్‌పై అదే గ్రామానికి చెందిన సలాది సుబ్బారావు, గొల్లకోటి సతీష్ దాడి చేసి గాయపరిచారు. ఈ నేపథ్యంలో మంగళవారం సుబ్బారావు, సతీష్‌లపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆందోళన చేస్తున్న దళిత నాయకులను లారీతో తొక్కిస్తానని హెచ్చరించిన అడపా సూర్యనారాయణ పైన ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

గ్యాస్ లీక్ ఘటనలో మరో వ్యక్తి మృతి



వెంకటేశ్వరరావు మృతదేహం

రావులపాలెం: మండలంలోని ఈతకోటలో గత నెల 28న ఓ ఇంటిలో సిలిండర్ నుంచి గ్యాస్ లీకై సంభవించిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై సీహెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఈ ప్రమాదంలో 11 మంది గాయపడిన విషయం తెలిసిందే. వీరిలో తీవ్రంగా గాయపడిన ఐదుగురు కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో మండా వెంకటేశ్వరరావు(38) సోమవారం రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందాడు. అతను ప్రస్తుతం స్థానికంగా గల ఒక ఎరువుల ఫ్యాక్టరీలో మిషనరీ వర్కర్‌గా పని చేస్తున్నాడు. ప్రమాదం జరిగిన మోటూరి పోలయ్య ఇంటి పై పోర్షన్‌లో అద్దెకు ఉంటున్నాడు. ఆ రోజు మోటూరి లక్ష్మి గ్యాస్ లీకవుతుందంటూ కేకలు వేయడంతో అక్కడికి చేరుకున్నాడు. మంటల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. మృతుడికి భార్య రామదుర్గ, ఇద్దరు కుమారులు ఉన్నారు. అతడి మృతితో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.

యానాంలో చెన్నై యువకుడి ఆత్మహత్య

యానాం: యానాంలో ఓ సంస్థలో కంప్యూటర్ శిక్షణ ఇవ్వడానికి వచ్చిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన యువకుడు మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యానాం ఎస్సై శివకుమార్ కథనం ప్రకారం.. తమిళనాడులోని చెన్నైకి చెందిన శర్వణ్(24) అనే యువకుడు స్థానికంగా కంప్యూటర్ సంస్థ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి వచ్చాడు. స్థానిక బెజవాడ వారి వీధిలో తన స్నేహితులతో కలసి అద్దెకు ఉంటున్నాడు. అయితే ఉదయం పది గంటల సమయంలో మిగిలిన ముగ్గురు స్నేహితులు విధులకు వెళ్లిపోయారని, ఈ నేపథ్యంలో శర్వణ్ ఎంతకీ రాకపోవడంతో అనుమానం వచ్చి చూడగా ఉరి తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డి విగతజీవిగా కన్పించాడని తెలిపారు. శర్వన్ ఆత్మహత్య గురించి తల్లిదండ్రులకు తెలిపినట్టు అంత వరకు మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్టు తెలిపారు.

స్వల్పంగా గ్యాస్ లీక్

ఆదర్శనగర్ ఓఎన్జీసీ బావి వద్ద ఘటన




బావి వద్ద పైపునకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

అంతర్వేది దేవస్థానం (సఖినేటిపల్లి): గ్రామంలోని ఆదర్శనగర్ వద్ద కేవీ వెల్ నంబర్ 49–4 ఓఎన్జీసీ బావి వద్ద మంగళవారం మధ్యాహ్నం స్వల్పంగా గ్యాస్ లీకైంది. బావి వద్ద నుంచి మోరి గ్యాస్ కలెక్షన్ స్టేషన్‌కు గ్యాస్‌ను సరఫరా చేసే గొట్టం ముఖ ద్వారానికి ఉన్న జాయింట్ నుంచి గ్యాస్ లీకైంది. గతంలో ఇదే చోట వెల్డింగ్ చేశారు. తిరిగి అదే చోట లీకవుతున్న గ్యాస్‌ను స్థానికులు గమనించి, సంస్థ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో మోరి జీసీఎస్ నుంచి సిబ్బంది హుటాహుటిన చేరుకుని మరమ్మతులు చేపట్టారు. సదరు గొట్టాన్ని తొలగించి, కొత్తపైపు వేయనున్నట్టు సిబ్బంది వెల్లడించారు.

తూర్పుగోదావరి | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

భవిష్యం



మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

జాతీయ కర్రసాము పోటీలకు కాకినాడ విద్యార్థులు



జి. కావ్య



ఎ. లిఖిత

కాకినాడ కల్చరల్: స్థానిక జగన్నాథపురంలోని సురేష్ స్కూల్ విద్యార్థులు జి.కావ్య, ఎ.లిఖిత జాతీయ స్థాయి కర్రసాము(సిలంబం) పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ కరస్పాండెంట్ టి.సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక చర్చిస్క్వేర్ సెంటర్‌లో డిసెంబర్ 27న నిర్వహించిన రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు ఢిల్లీలో జరగుతున్న నేషనల్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. అండర్–17 విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థి జి.కావ్య, అండర్ 14 విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎ.లిఖిత ఎంపికయ్యారని తెలిపారు. వీరికి నగర ప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

రేపు పెన్షన్ సాధన సమితి సమావేశం

కాకినాడ రూరల్: కంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కోరుతూ గురువారం రాష్ట్ర పెన్షన్ సాధన సమితి సమావేశం కాకినాడ ఎన్‌జీవో అసోసియేషన్ భవనంలో నిర్వహించనున్నట్లు జిల్లా జేఏసీ చైర్మన్ బూరిగ ఆశీర్వాదం మంగళవారం తెలిపారు. రాష్ట్రంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కోరుతూ డిసెంబర్ 16న విజయవాడలో పెన్షన్ సాధన సమితి పేరిట విశాల ఐక్య వేదిక నిర్మాణం చేశామన్నారు. ఈ సాధన సమితి ఇచ్చిన ఐక్య ఉద్యమ కార్యచరణలో భాగంగా ఈనెల 9న పాత తాలూకా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాన్ని, 10న ధర్నా, ర్యాలీ, కాకినాడలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా, చలో అసెంబ్లీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించేందుకు సన్నాహక సమావేశాన్ని నాలుగోతేదీ మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నట్టు చైర్మన్ బూరిగ ఆశీర్వాదం వివరించారు.

6న ఆర్ట్స్ కళాశాలలో ఉద్యోగ ఇంటర్వ్యూలు

రాజమహేంద్రవరం సిటీ : ఆర్ట్స్ కళాశాల నోడల్ జేకేసీలో ఈనెల ఆరోతేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ రీజినల్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని ప్రిన్సిపాల్ రాపాక డేవిడ్‌కుమార్ మంగళవారం ప్రకటనలో కోరారు. విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన పురుష అభ్యర్థులకు మాత్రమే జరుగనున్న ఈ ఇంటర్వ్యూలకు డిగ్రీ పూర్తి చేసి 35 సంవత్సరాలలోపు అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. జీతం 12,000 ఉంటుందన్నారు. విద్యార్హతలు జిరాక్స్ కాపీలతో అభ్యర్థులు హాజరు కావాలన్నారు. వివరాలకు 0883–2474434ను సంప్రదించాలన్నారు.

నేడు విలీన మండలాల్లో హోంమంత్రి పర్యటన

చింతూరు (రంపచోడవరం): డిప్యూటీ సీఎం, హోంమంత్రి నిమ్మకాయల చిన రాజప్ప బుధవారం విలీన మండలాల్లో పర్యటించనున్నట్టు ఎటపాక సబ్‌కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలీన మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నెల్లిపాకలో నిర్వహించే జన్మభూమి గ్రామసభలో పాల్గొంటారని తెలిపారు. చింతూరులో కొత్తగా ఏర్పాటు చేసిన రవాణాశాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారు. అలాగే ఐటీడీఏ కార్యాలయంలో అదనపు భవన నిర్మాణం, ఆర్ అండ్ ఆర్ విభాగాల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు సబ్‌కలెక్టర్ తెలిపారు.

రేపటి నుంచి జిల్లా స్థాయి బాలికల క్రీడాపోటీలు

గంగవరం (రంపచోడవరం): జిల్లాస్థాయి బాలికల క్రీడా పోటీలను ఈనెల 4,5, 6 తేదీల్లో గంగవరం మండలం కొత్తాడ కస్తూర్బా బాలికా విద్యాలయం మైదానంలో నిర్వహిస్తునట్టు ఆ విద్యాలయం ప్రత్యేకాధికారి కె.పద్మావతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలోని 12 కస్తూర్బా విద్యాలయాల బాలికలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

5, 6 తేదీల్లో మెగా జాబ్‌మేళా

కాకినాడ రూరల్: ఏపీ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్, కౌశల్ గోదావరి ఆధ్వర్యంలో ఈనెల 5, 6 తేదీల్లో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ వీవీఎన్ రావు మంగళవారం తెలిపారు. ఈ జాబ్‌మేళాలో సుమారు 30 ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొంటాయన్నారు. ఐదో తేదీన ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ప్రాంగణం, రాజానగరంలో, 6న అనాతవరం ప్రసిద్ధా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఈ జాబ్ మేళాలు జరుగుతాయన్నారు. వీటికి 10వ తరగతి నుంచి పీజీ, ఐటీఐ నుంచి డిప్లమో, బీటెక్ చదవిన 18 ఏళ్ల నుంచి 30 లోపు అభ్యర్థులు అర్హులన్నారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	13,500 – 14,000
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	13,000
గటగట (వెయ్యి)	9,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12,000
గటగట (వెయ్యి)	8,000
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	12,500–13,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	12,500–13,200
కొబ్బరి నూనె (15 కిలోలు)	3,100
ఒక కిలో	250

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు: ఉచిత గదులు – ఖాళీ లేవు,
రూ.50 గదులు –05, రూ.100 గదులు–20 ఖాళీ ఉన్నాయి.
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు : సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు
బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్

వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20 కౌంట్	660	48–50 ॥	370
22 ॥	600-580	52 ॥	350
25 ॥	520	53–60 ॥	330
26-30॥	440	62 ॥	320
32-35॥	420	63–70 ॥	300
36-40॥	415	72 ॥	290
42-45॥	390	73–80 ॥	280
46-47 ॥	380	93–100 ॥	240

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	400
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	80	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	400
చక్కెరకేళీ (ఎరుపు)	200	500

అన్నవరం సమాచారం



సత్యదేవుని ఆలయానికి బుధవారం విచ్చేసే భక్తులకు స్వామివారి ఉచిత దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అర గంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50, ఇతర సత్రాలలో 100 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని మంగళవారం ఐదు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 480 జరిగాయి. ఆరుగురు భక్తులు నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. శ్రీసత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.1.50 లక్షల విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.6 లక్షల ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నెంబర్:
08868–239999
రిసెప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3



హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 29.8° / కనిష్టం : 20.9°

నేడు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘా వృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం : 21 డి.

రేపు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం కావచ్చు. నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం : 20 డి.

శుక్రవారం : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం మేఘా వృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 31 డి. కనిష్టం : 19 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.


విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745





50వ డివిజన్లో జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న గుత్తుల మురళీధరరావు



నెహ్రూనగర్ మున్సిపల్ హైస్కూల్లో మాట్లాడుతున్న మేడపాటి షర్మిలా రెడ్డి



రాజేంద్రనగర్ కమ్యూనిటీ హాల్లో మాట్లాడుతున్న బొంతా శ్రీహరి

జన్మభూమిలో సమస్యల ఏకరువు

- 2, 3, 4, 5 ,6, 7, 8, 50 డివిజన్లలో కార్యక్రమం
- కొందరికే పథకాల మంజూరు
- నిరాశలో దరఖాస్తుదారులు



6వ డివిజన్ సభలో మరుగుదొడ్ల వాడకం వల్ల ఉపయోగాలను వివరిస్తున్న విద్యార్థులు

సాక్షి, రాజమహేంద్రవరం:

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రారంభించిన ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజలు సమస్యలను ఏకరవు పెట్టారు. నగరంలోని 5,6 డివిజన్లలో జరిగిన సభలో ప్రజలు రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. గతేడాది జన్మభూమిలో రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరూ ఆశతో కార్యక్రమానికి వచ్చారు. కానీ వారికి మంజూరయ్యాయో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు ఐదో డివిజన్‌లో కార్పొరేటర్ టి.ఉమాదేవి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. మేయర్ రజనీ శేషసాయి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 6వ డివిజన్‌లో కార్పొరేటర్ మజ్జి మౌనిక సుధారాణి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గన్ని కృష్ణ మాట్లాడుతూ ఉగాది నుంచి పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. 105 దరఖాస్తుల్లో 35 మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, మిగిలిన వారికి కూడా వస్తాయని, అధికారులకు సమస్యలు చెప్పాలని, మరో చోట సభలు ఉన్నాయంటూ వెళ్లిపోయారు. సభ ప్రారంభంలో సీఎం చంద్రబాబు పంపిన సందేశాన్ని అధికారులు వినిపించారు. సమావేశాల్లో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, మజ్జి రాంబాబు, తలారి భగవాన్, నగర పాలక సంస్థ ఈఈ పాండురంగారావు, డీఈ వీరభద్రరావు, ఏసీపీ శ్రీనివాసరావు, స్కూలు సూపర్‌వైజర్ పి.దుర్గాప్రసాద్, వీఆర్వో శ్రీనివాస్, సీవో జి.జ్ఞానేశ్వరరావు, ఆర్‌ఐలు వీవీ సుబ్రమణ్యం, ఎం.ఉమాశంకర్ పాల్గొన్నారు.

సమస్యల వెల్లువ

తాడితోట: 7వ డివిజన్ గోరక్షణపేటలో కార్పొరేటర్ కోరుమిల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లస్థలాల కోసం దరఖాస్తులు అందాయి. గతంలో దరఖాస్తు చేసిన వాటిలో చాలా వరకు మంజూరు కాక పోవడంతో మహిళలు.. ప్రజాప్రతినిధులను నిలదీశారు. స్థానిక 8వ డివిజన్ రౌండ్ పార్కు వద్ద కార్పొరేటర్ వర్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.

గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయో?

రాజమహేంద్రవరం సిటీ: 50వ డివిజన్ లాలాచెరువు మున్సిపల్ స్కూల్లో కార్పొరేటర్ గుత్తుల మురళీధరరావు, 2వ డివిజన్ నారాయణపురం మున్సిపల్ స్కూల్లో కార్పొరేటర్ పితాని లక్ష్మీకుమారి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడా చైర్మన్ గన్నికృష్ణ హాజరయ్యారు. వివిధ సమస్యలపై వినతులు ఇచ్చేందుకు ప్రజలు బారులు తీరారు. గతంలో అందజేసిన దరఖాస్తులు ఏమయ్యాయో తెలియక ప్రజలు తికమక పడ్డారు.

సారాను నిర్మూలించాలి

దానవాయిపేట: సారాకు బానిసలై తమ భర్తలు అనారోగ్యం పాలవుతున్నారని, కొందరు చిన్న వయస్సులోనే లివర్ చెడిపోయి మృత్యువాత పడుతున్నారని, తమకు న్యాయం చేయాలంటూ మూడో డివిజన్ సుబ్బారావు పేటకు చెందిన పలువురు మహిళలు ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును చుట్టుముట్టారు. సోమవారం మూడో డివిజన్ నెహ్రూనగర్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో, 4వ డివిజన్ రాజేంద్రనగర్ కమ్యూనిటీ హాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. మేయర్ రజనీ శేషసాయి, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గూడా చైర్మన్ గనికృష్ణ, ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలా రెడ్డి, 4వ డివిజన్ కార్పొరేటర్ బొంతా, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, నక్కా చిట్టిబాబు హాజరయ్యారు. కొత్త రేషన్ కార్డులతో పాటు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. సభ అనంతరం బయటకు వస్తున్న ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును పలువురు మహిళలు చుట్టుముట్టారు. డివిజన్‌లోని సుబ్బారావుపేటలో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయన్నారు. సారా నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కమిషనర్ రాకపోవడంపై ఆగ్రహం

జన్మభూమి సభకు రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కమిషనర్ విజయ రామరాజు రాకపోవడంపై కార్పొరేటర్ వర్రే శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లారు. కాగా.. జన్మభూమిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. కార్యక్రమంలో మేయర్ రజనీ శేషసాయి, గుడా చైర్మన్ గన్నికృష్ణ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కాపు కార్పొరేషన్ డైరక్టర్ యర్రా వేణుగోపాల రాయుడు, వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

ఐదేళ్లుగా దరఖాస్తు చేస్తున్నాం



నా వివాహమై 10 ఏళ్లు అయింది. మూడేళ్ల నుంచి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేస్తున్నాం. ఈ సారి సబ్‌కలెక్టర్ ఆఫీసు, ఎమ్మార్వో ఆఫీసు, జన్మభూమి కమిటీల వద్ద ఐదు సార్లు దరఖాస్తు చేశాం. రేషన్‌కార్డు వచ్చిందో? రాలేదో? చెప్పడం లేదు.

– నీరజ, 5వ డివిజన్

ఇల్లు ఇస్తారనుకున్నాం

ఐదేళ్లుగా ఇంటి కోసం దరఖాస్తు చేస్తున్నాం. ప్రతి సారీ రావడం లేదు. సబ్‌కలెక్టర్ ఆఫీసు, జన్మభూమి కమిటీ, కార్పొరేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాం. జన్మభూమి సభలో ఇస్తామని చెప్పారు. ఇప్పుడు ఆ విషయం ఏమీ మాట్లాడడం లేదు.

– నూలు నాగమణి, 6వ డివిజన్

మిలీనియం క్రికెట్ టోర్నీమెంట్ ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ: యువత విద్యతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని గుడా చైర్మన్ గన్ని కృష్ణ, వైఎస్సార్ సీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గుత్తుల మురళీధరరావు అన్నారు. మంగళవారం మదర్ థెరిస్సా మిలినియం యూత్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం లాలాచెరువు మున్సిపల్ గ్రౌండ్స్‌లో అజ్జరపు సుందరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. గుత్తుల మురళీధరరావు బౌలింగ్, గన్ని కృష్ణ బ్యాటింగ్ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ 30 జట్లు పాల్గొంటున్నాయని, ఈ నెల 11 వరకూ పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ గుబ్బల రాంబాబు పాల్గొన్నారు.

ఆదర్శ విద్యార్థుల స్వచ్ఛ భారత్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదర్శ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

రాజమహేంద్రవరం సిటీ: పరిసరాల పరిశుభ్రత ప్రగతికి సోపానమని ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ మేడపాటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆదర్శ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ స్కూల్ ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను తెలియజేస్తూ ప్లకార్డులు చేతబూని దానవాయిపేట, ప్రకాశ్ నగర్, మెయిన్ రోడ్డుల మీదుగా ప్రకాశ్ నగర్ రౌండ్ పార్క్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, డైరెక్టర్ ఆదిరాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య నీరాజనం




నృత్యం చేస్తున్న లలిత కళానికేతన్ విద్యార్థినులు

రాజమహేంద్రవరం కల్చరల్: శ్రీలలిత కళానికేతన్ ఆధ్వర్యంలో మాసపున్నమి సందర్భంగా మంగళవారం జ్ఞాన సరస్వతీ పీఠం కళావేదికపై నాట్యాచార్యుడు అరవ ఆంజనేయులు శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య నీరాజనం ప్రేక్షకులను అలరించింది. రంగపూజ, శివపంచాక్షరి, వినాయక కౌతం, బ్రహ్మాంజలి తదితర అంశాలతో కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. నాట్యాచార్యుడు అరవ ఆంజనేయులును జ్ఞాన సరస్వతీపీఠం ట్రస్టీలు సత్కరించారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో...

తూర్పుగోదావరి | బుధవారం | జనవరి | 3 | 2018
సాక్షి

మనసు మార్చుకున్న మనోఫలకం



మదిలో మెదిలే ఎన్నెన్నో భావాలు.. అన్నింటికీ లిపిరూపం.. మనసు పొరల్లో నిక్షిప్తమైన ఎన్నో ఆలోచనలకు అక్షర రూపానికి వేదిక డైరీ..

మొదట్లో ఈ భావాలకు తోడు ఆ రోజు జరిగిన సంఘటనలనూ ఆ డైరీలో పొందుపరుచుకునే వారు. నేడు ఆ డైరీ కొంత సిలబస్ మార్చుకుని ఎందరికో.. ఎన్నో విధాల ఉపయుక్తంగా మారింది..

పాఠశాలల్లో చిన్నారులు చేయాల్సిన ఇంటి పని మొదలుకుని.. పెద్దవారు, కార్పొరేట్ వ్యాపారులు, సినీ కళాకారులు, ఈవెంట్ మేనేజర్లు, మేనేజ్‌మెంట్ విభాగాల వారు దినచర్య, భూత, భవిష్యత్ ప్రణాళికల సమాహారంగా వినియోగించడం మనకు తెలిసిందే. ఆ డైరీ ప్రాముఖ్యం గురించి కొంత వివరించే ప్రయత్నమిది..

- రోజువారీ ప్రణాళికకు వేదికైన డైరీలు
- ఏళ్ల తరబడి దాచుకోవలసిన డైరీ.. ఏడాదితో సరి

కపిలేశ్వరపురం (మండపేట):

మానవ మస్తిష్కం ఎంతో చేతనమైనది. రోజువారీ పని ఒత్తిళ్లలో చేసిన, చేయాలనుకున్న పనులను అవసరమైన సమయంలో గుర్తుకురాని సందర్భాలు అందరికీ సహజంగా ఎదురవుతాయి. అప్పటికప్పుడు ఆ విషయాన్ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎదురైతే కొంత నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. అలాంటప్పుడు ఆదుకునే ఆయుధం డైరీ.

లాయర్ ఆదినారాయణమూర్తికి తన క్లైంట్ ఫోన్ చేసి సార్ వాయిదా ఎప్పుడని అడిగాడు. ఒకసారి లైన్లో ఉండు డైరీ చూసి చెబుతాను అంటూ లాయర్‌గారు డైరీ తిరగేయనారభించారు...

సీపీఎస్ పింఛను విధానం మాకు నష్టం. పాత పింఛను విధానం లక్ష్యాలకు భిన్నంగా సీపీఎస్ ఉందంటూ ప్రభుత్వాధికారి ఎదుట యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డీవీ రాఘవులు కరాఖండిగా చెప్పారు. అదెలా అంటూ అధికారి ఎదురు ప్రశ్నించేటప్పటికి టక్కున తన చేతిలో ఉన్న యూటీఎఫ్ డైరీని తీసి ఇదిగో చూడండంటూ పాత పింఛన్ నియమ నిబంధనలను చూపించారు...

ఇలా అనేక సందర్భాల్లో డైరీ మానవ జీవన విధానంలో విశేషంగా సాయపడుతుంది. వ్యక్తిగతం, వృత్తిపరం, ఉద్యమ పథం, కవితలు, కథానికలు, పాత జ్ఞాపకాలు, కుటుంబ ఆదాయ, వ్యయ లెక్కలు ఇలా అనేక అంశాలు డైరీలో ఒదిగిపోతాయి. అవే తర్వాత కాలంలో జ్ఞాపకాలుగా మారుతాయి.

మార్కెట్‌లోకి సిద్ధమైన డైరీలు

నూతన సంవత్సరం ఆరంభమైంది. మార్కెట్‌లో ఎక్కడ చూసినా డైరీల దొంతరలే.. అవసరం, ఆకర్షణల ఆధారంగా రూ.20 నుంచి రూ.వెయ్యి వరకూ ధరలకు లభ్యమవుతున్నాయి. విశాఖపట్టణం, హైదరాబాద్, విజయవాడ, తదితర నగరాల్లో వీటిని డిజైన్ చేసి మార్కెట్ చేస్తున్నారు. చేస్తున్న వృత్తులకు సంబంధించిన సమాచారాన్ని డైరీల్లో పొందుపర్చి ఉంటున్నాయి. మార్కెట్‌లోనే కాకుండా వివిధ సంస్థలు సొంతంగా తయారు చేయించి డైరీలను సంస్థ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందజేస్తున్నారు.

యూజ్ అండ్ త్రో ఆలోచనకు భిన్నంగా డైరీ

వస్తు వినియోగం విస్తారంగా పెరిగిన ప్రస్తుత రోజుల్లో వస్తువులను యూజ్ అండ్ త్రో పద్ధతిని అవలంబిస్తున్నారు. కానీ డైరీ అందుకు భిన్నంగా జీవిత కాలం దాచుకుంటూ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయులతో మమేకమయ్యేందుకు ప్రేరణ కల్పిస్తుంది. ప్రాణం మీదకు వచ్చిన అనేక ఘటనల్లో డైరీలో పొందుపర్చుకున్న సమాచారం మనిషిని సమస్య నుంచి బయట పడేలా చేసిన ఘటనలనేకం.

కేసుల వాదనకు డైరీ తోడ్పాటునిస్తుంది



కేసుల వాదన క్రమంలో లీగల్ డైరీ ఎంతగానో తోడ్పాటునిస్తుంది. వాయిదాల సమాచారం రోజువారీగా డైరీలో రాసుకుంటాం. ముందస్తుగా కక్షిదారులకు సమాచారం ఇచ్చే వీలు కలుగుతుంది. కోర్టు ఫీజు వివరాలు, సీఆర్‌పీసీ, సీపీసీలకు చెందిన సెక్షన్లు, రూల్స్, ఆర్డర్లు డైరీలో సమచారంగా పొందుపర్చి ఉండటంతో రిఫరెన్స్‌కు వీలు కలుగుతుంది.

– ఎస్.ఆదినారాయణమూర్తి, కార్యదర్శి, బార్ అసోసియేషన్, ఆలమూరు.

జీవోల దిక్సూచి యూటీఎఫ్ డైరీ



యూటీఎఫ్ డైరీ ఏటా ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఉపాధ్యాయ వృత్తితో పాటు రాజ్యాంగ బద్ధంగా రూపొందిన అనేక జీవోలు ఈ డైరీలో ముద్రించి ఉంటాయి. సమస్యలపై చర్చిస్తున్నప్పుడు, ప్రభుత్వాధినేతలకు సలహాలిస్తున్నప్పుడూ ఈ డైరీ ఉపాధ్యాయులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుంది.

– డీవీ రాఘవులు, జిల్లా అధ్యక్షుడు, యూటీఎఫ్

రోడ్డు నిర్మాణంలో వివక్ష

- దళిత కుటుంబంపై అధికారుల నిర్లక్ష్యం
- సీపీఎం బృందం పరిశీలన

అమలాపురం రూరల్: మున్సిపాలిటీలో అధికారులు తమ కుటుంబంపై వివక్ష చూపుతూ తమ ఇంటికి రోడ్డు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తాళ్లపల్లి పల్లేశ్వరరావు కుటుంబం సీపీఎం బృందానికి విన్నవించుకుంది. స్థానిక చక్రధర్‌నగర్‌లో పల్లేశ్వరరావు కుటుంబానికి చెందిన ఇల్లు ఉంది. 2014లోనే వారి ఇంటి సమీపం వరకూ మున్సిపాలిటీ రోడ్డు నిర్మించి పల్లేశ్వరరావు ఇంటికి రోడ్డు నిర్మించకుండా వివక్ష చూపారని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ఆ ప్రాంతాన్ని సీపీఎం బృందం మంగళవారం సందర్శించి పరిశీలించింది. పార్టీ డివిజన్ కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, నాయకులు పి.వసంతకుమార్, టీఎన్ వరలక్ష్మి, వి.దొరబాబుతో కూడిన బృందం పరిశీలించింది. దళిత కుటుంబం ఆ రోడ్డు మీదుగా వెళ్లడం ఇష్టం లేని కొందరి అభ్యంతరం వల్లే మున్సిపల్ అధికారులు నాలుగేళ్ల నుంచి రోడ్డు వేయకుండా వివక్ష చూపుతున్నారని బాధిత కుటుంబం సీపీఎం బృందం వద్ద వాపోయింది. ఇందుకు బాధ్యులైన అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఎం బృందం డిమాండు చేసింది. ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ సాంఘిక సమస్యను తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామని సీపీం డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు హెచ్చరించారు.

మహిళల హక్కులే.. మానవ హక్కులు

- మూఢనమ్మకాలను ఎదిరించిన ధీశాలి
- దేశంలో తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయ్ పూలే
- జిల్లా నుంచి ఏడుగురు ఉపాధ్యాయినుల ఎంపిక
- నేడు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం


శ్రీదేవి


వరలక్ష్మీదేవి


అనూరాధసరస్వతి


కనకదుర్గ


రాజేశ్వరి


వరలక్ష్మి

రాయవరం (మండపేట):

మహిళల హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించిన మహిళ సావిత్రిబాయి పూలే. కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో 'సత్యాన్ని' శోధించడానికి 1873లో భర్త మహాత్మా జ్యోతిరావ్ పూలేతో కలిసి 'సత్యశోధక్ సమాజ్'ను ప్రారంభించిన సావిత్రిబాయి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయినిగా పనిచేశారు. బాల్య వివాహాలకు, మూఢ నమ్మకాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగాను, వితంతు పునర్వివాహాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని సావిత్రిబాయి నడిపారు.

విద్యా ఉద్యమం ప్రారంభించిన తొలి మహిళ..

దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. 18ఏళ్ల వయసులోనే స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి చేశారు. ఆమె జీవిత కాలంలో 52 మహిళా పాఠశాలలను ప్రారంభించారు. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో జన్మించిన సావిత్రిబాయి పూలే కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణిగా నిలిచారు.

గతేడాది నుంచి అవార్డుల ప్రదానం..

రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నుంచి సావిత్రిబాయి పూలే జన్మదినమైన జనవరి మూడున ఆమె పేరిట ఉపాధ్యాయినులకు రాష్ట్రస్థాయి అవార్డులు ప్రదానం చేస్తున్నారు. భారత తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జయంతిని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించింది. గతేడాది తిరుపతిలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డులను అందజేయగా, బుధవారం విశాఖపట్నంలో సావిత్రిబాయి రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయిని అవార్డులను ప్రదానం చేయనున్నారు.


అరుణకుమారి

జిల్లా నుంచి ఏడుగురు ఎంపిక

సావిత్రీబాయి పూలే అవార్డుకు జిల్లా నుంచి ఏడుగురు ఉపాధ్యాయినులను ఎంపిక చేశారు. తుని జెడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) గా విధులు నిర్వర్తిస్తున్న జి.శ్రీదేవి, మండపేట మండలం వేములపల్లి ఎస్‌వీటీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పీఎస్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న ఎ.వరలక్ష్మీదేవి, కాకినాడ శాలిపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సీహెచ్.అనూరాధ సరస్వతి, మలికిపురం మండలం మేడిచర్లపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న జి.అరుణకుమారి, తుని కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక అధికారిణిగా పనిచేస్తున్న ఎం.రాజేశ్వరి, తొండంగి కేజీబీవీలో సీఆర్‌టీగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎల్ కనకదుర్గ, రాజమండ్రి అర్బన్‌లో ఐఈఆర్‌టీగా విధులు నిర్వర్తిస్తున్న ఎల్.వరలక్ష్మి సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. సావిత్రిబాయి పూలే అవార్డుకు వచ్చిన దరఖాస్తులను జిల్లా కమిటీ పరిశీలించిన అనంతరం, ఉత్తమ సేవలు అందించిన 10 మందిని ఎంపిక చేసి రాష్ట్ర కమిటీకి పంపించగా, వాటిలో ఏడుగురిని రాష్ట్రస్థాయి అవార్డుకు అధికారులు ఎంపిక చేశారు.

జిల్లా నుంచి 250 మంది ఉపాధ్యాయినులు

విశాఖపట్నంలో జరిగే సావిత్రిబాయి పూలే అవార్డు ఫంక్షన్‌కు జిల్లా నుంచి 250 మంది వరకు ఉపాధ్యాయినులు తరలి వెళ్తున్నారు. ఆంధ్రా యూనివర్శిటీ కన్వెన్షన్ హాలులో ఉదయం 10 గంటలకు జరిగే అవార్డుల ప్రదానానికి సర్వశిక్షాభియాన్ పీఓ మేకా శేషగిరి పర్యవేక్షణలో వీరంతా విశాఖపట్నం ప్రత్యేక వాహనాల్లో వెళ్తున్నారు. ఈ అవార్డుతో పాటు రూ.10వేలు నగదు, ట్యాబ్, జ్ఞాపిక, సర్టిఫికేట్‌ను అందజేసి అవార్డు గ్రహీతలను సత్కరించనున్నారు. మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖా మంత్రి చేతుల మీదుగా వీరు ఈ అవార్డును అందుకోనున్నారు.



పేటల్లో పెదరాయుళ్లు

అక్కడ చట్టం.. వారి చుట్టం. వారు చెప్పిందే న్యాయం, ధర్మం.. ఇలా మత్స్యకార గ్రామ పేటల్లో పెదరాయుళ్లు పేట్రేగిపోతున్నారు. ఏ నేరం జరిగినా వారు అనధికారికంగా నిర్వహించే రచ్చబండలో తీర్పు చెప్పేస్తారు. భర్త భార్యను చంపేసినా రూ.మూడు లక్షలు ఇస్తే చాలు ఏ కేసు లేకుండా.. పోలీసు స్టేషన్‌కు, కోర్టుకు వెళ్లాల్సిన పని లేకుండా తీర్పు చెప్పేస్తారు. ప్రాణానికి, శీలానికి వెలకట్టడం, సాంఘిక కుల బహిష్కరణల్లోనూ వారు సిద్ధహస్తులనే ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడరు సరికదా తమకు ఏ ఫిర్యాదు అందలేదని పాత పాటే పాడతారు. జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న కొత్తపల్లి మండలం మత్స్యకార గ్రామాల్లో అనధికార రచ్చబండలు చట్టాన్ని, న్యాయాన్ని శాసిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. – పిఠాపురం

- ఇష్టానుసారంగా తీర్పులు, సెటిల్‌మెంట్లు..
- పోలీసులు, న్యాయ వ్యవస్థల కళ్లుగప్పి మరీ దందా..
- ప్రాణం ఖరీదు రూ.మూడు లక్షలు..
- శీలం ఖరీదు రూ.లక్ష
- మత్స్యకార గ్రామాల్లో అనధికార రచ్చబండలు

నిండు గర్భిణి చనిపోతే..!

విశ్వసనీయ సమాచారం ప్రకారం మూడు రోజుల క్రితం కొత్తపల్లి మండలం ఉప్పాడ శివారు ప్రాంతంలో ఏడు నెలల నిండు గర్భిణి అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆమె మృతి చెందిన రాత్రి భార్య, భర్తల మధ్య వివాదం జరిగిందని అందుకే ఆమె మృతి చెంది ఉంటుందని, ఆమె మృతికి ఆమె భర్త కారణం కావచ్చనే అనుమానాలను మృతురాలి బంధువులతో పాటు స్థానికులు వ్యక్తం చేశారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పెద్దలు ఆ మర్నాడే అదే ప్రాంతంతో రచ్చబండ ఏర్పాటు చేసి ఇరు వర్గాలను రప్పించి పంచాయతీ నిర్వహించినట్టు ప్రచారం జరుగుతోంది. ఆ పంచాయతీలో తాను నిర్దోషి అని తనకు ఏ పాపం తెలియదని మృతురాలి భర్త చెప్పడం, అదంతా అబద్ధమని ఆమెను భర్తే హతమార్చి ఉంటాడని మృతురాలి తరఫు వారు వాదించగా మృతురాలి కుటుంబానికి రూ.మూడు లక్షలు తప్పు చెల్లించాలని సదరు పెద్దలు తీర్పు చెప్పినట్లు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

తగవుల పేరుతో

తీర్పులు ఇస్తున్న వీరికి కలిసొచ్చేదేమిటంటే సెటిల్‌మెంట్‌లలో రూ. లక్షకు రూ.25 వేలు చొప్పున తగవు తీర్చినందుకు వారికి సమర్పించుకోవాలని స్థానికులు చెప్పుకుంటున్నారు. ఒకవేళ ఎవరైనా తమ మాటకు వ్యతిరేకం చెప్పినా, మాట వినకుండా పోలీసులకు ఫిర్యాదు చేసినా వారి పని అయిపోయినట్టేనంటున్నారు. కొందరు తమకు జరిగిన అన్యాయంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా ముందు మీపెద్దల వద్ద తేల్చుకోండి. అక్కడ తేలక పోతే రండి అంటు పంపేసిన సందర్భాలున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమ సంబంధం గుట్టురట్టయితే!

ఒక వివాహిత మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకోగా వారిద్దరు పట్టుబడడంతో ఆ తగువు పెద్దల వద్దకు వెళ్లగా జరిగిన తప్పుకు నష్ట పరిహారంగా రూ.లక్ష తీసుకుని ఆమెతో కాపురం చేసుకోవాలని ఆ వివాహిత భర్తను ఆదేశించినట్టు స్థానికులు చెప్పుకుంటున్నారు. అయితే తనకు అక్రమ సంబంధం ఉన్నట్టు బహిర్గతమైనందున తాను అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తితోనే ఉంటానని, భర్తతో వెళ్లనని ఆమె చెప్పగా దానికి అనుమతించిన పెద్దలు నష్టపరిహారం రూ.లక్ష తీసుకుని వారికున్న ఇద్దరు పిల్లల్లో చెరొకరు పంచుకుని పెంచుకోవాలని తీర్పు చెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. అయితే అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తితో వెళ్లిన ఆమె నాలుగురోజులుగా కనిపించకుండా పోవడం విశేషం. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు ప్రతిరోజూ ఏదొకటి తీర్పులిస్తూ రచ్చబండలు నిర్వహిస్తున్నా మండలంలోని పోలీసులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోందంటున్నారు.

ఫిర్యాదు చేయడానికి భయపడవద్దు

ఎవరికి ఏ అన్యాయం జరిగినా రక్షించడానికి పోలీసులు, న్యాయస్థానాలున్నాయి. ఎవరు తీర్పులు ఇవ్వడానికి చట్టం ఒప్పుకోదు. ఎవరైనా అక్రమ రచ్చబండలు నిర్వహించినా తీర్పులు చెప్పినా అన్యాయానికి గురైనా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే కేసులు నమోదు చేసి బాధితులకు రక్షణ కల్పిస్తాం.

– అప్పారావు, సీఐ, పిఠాపురం

ఇంజినీరింగ్ విద్యార్థి అదృశ్యం


మహిపాల్ అంబేద్కర్

కోరుకొండ (రాజానగరం): కోరుకొండ మండలం కోటి గ్రామానికి చెందిన టి. మహిపాల్ అంబేద్కర్ (17) విద్యార్థి పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కాలేజీలో చదువుతూ అదృశ్యం కావడంతో తల్లిదండ్రులు రాజారత్నం శాంతి దంపతులు బోరున విలపిస్తున్నారు. మంగళవారం రాజారత్నం శాంతి దంపతులు మాట్లాడుతూ తమ కుమారుడు టి.మహిపాల్ అంబేద్కర్‌ను తోటి విద్యార్థులు ఏదో చేసి ఉండవచ్చని వాపోయారు.

ఈనెల 31వ తేదీన తన సొంత గ్రామమైన కోటి గ్రామంలో తమతో గడిపి, పాలకొల్లు ఇంజినీరింగ్ కాలేజీకి వెళ్లాడన్నారు. జనవరి 1న పాలకొల్లు కాలేజీలో భోజనం చేసి, తోటి స్నేహితులతో పేరుపాలెం బీచ్ వద్దకు వెళ్లినట్టు తెలిసిందని తెలిపారు. మహిపాల్ అంబేద్కర్ కనిపించడం లేదని మంగళవారం ఉదయం కాలేజీ వారు సమాచారం అందించారన్నారు. బీచ్ వద్ద తమ కుమారుడి బట్టలు, సెల్‌ఫోన్‌లు ఉన్నాయని సమాచారం అందించారని రాజారత్నం శాంతి దంపతులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని, మా కన్నకొడుకు ఏమయ్యాడో అంటూ దంపతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఏఎస్పీ అద్నాన్‌కు ఘన వీడ్కోలు


ఏఎస్పీ అద్నాన్ నయీం అస్మీని సన్మానిస్తున్న దృశ్యం

రంపచోడవరం: రంపచోడవరం ఏఎస్పీగా పనిచేసి, బదిలీపై కడప ఓఎస్డీగా వెళుతున్న అద్నాన్ నయీం అస్మీకి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా వీడ్కోలు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గిరిజనులకు దగ్గరయ్యానన్నారు. ఏజెన్సీలో పోలీస్ అధికారులను, సిబ్బందిని సమన్వయం చేస్తూ విధి నిర్వహణలో ముందుకెళతానని రంపచోడవరం ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్న అజిత అన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ దినేష్‌కుమార్, సబ్ కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, రంపచోడవరం మెజిస్ట్రేట్ బాబూనాయక్ , డీఎస్పీ నలరియా, ఎటపాక డీఎస్పీ దిలీప్‌కిరణ్, ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి , మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్ , రంపచోడవరం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి గైట్‌లో మేగ్నస్ 2018


మేగ్నస్ 2018 బ్రోచర్‌ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

వెలుగుబంద (రాజానగరం): స్థానిక గైట్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఉత్సవం 'మేగ్నస్ 2018' ఫిబ్రవరి ఎనిమిదో తేదీ నుంచి ప్రారంభం కానుందని డీఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ పీఆర్‌కే రాజు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం ఇక్కడ విడుదల చేశారు. 'బిజినెస్ ఇంటిలిజెన్స్' థీమ్‌గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మేనేజ్‌మెంట్ ఈవెంట్స్‌తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా మిళితమై ఉండే ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8886668249లో సంప్రదించవచ్చన్నారు.

ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ జూడో పోటీలకు జిల్లా జట్టు


జూడో జట్టు క్రీడాకారులతో కోచ్, జూడో అసోసియేషన్ జిల్లా సెక్రటరీ టీవీవీ రమణ

జగ్గంపేట: చండీఘడ్‌లో ఈనెల తొమ్మిదో తేదీ నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ జూడో పోటీలకు తొమ్మిది మంది విద్యార్థులతో జిల్లా జట్టు ఎంపికైనట్టు జూడో అసోసియేషన్ జిల్లా సెక్రటరీ తాండ్రోతు వీరవెంకట రమణ తెలిపారు. తొమ్మిది మంది పురుషుల జట్టులో జేఎన్‌టీయూకే నుంచి ఐదుగురు, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ నుంచి నలుగురు విద్యార్థులు ఉన్నారన్నారు. పోటీల్లో పాల్గొనే జట్టులో జేఎన్‌టీయూకే పరిధిలోని సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎస్.మహేష్, పి.త్రిమూర్తులు, వి.వీర వంశీ, సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎస్.ఉమామహేష్, గైట్ నుంచి ఎన్.జి.శివదీప్, మైలవరం ఎల్బీఆర్‌సీఈ నుంచి ఎస్.కె.నవీన్ ఉన్నట్టు ఆయన తెలిపారు. అలాగే నన్నయ్య పరిధిలోని రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల నుంచి ఎం.సాయిమణితేజ, ఎంఆర్‌జే కాలేజ్ నుంచి జె.యోగేష్, కాకినాడ నుంచి శివ, అర్జున్‌లు పోటీల్లో పాల్గొంటారన్నారు.

ఫరూక్ హత్య కేసు నిందితుడి విచారణ


నిందితుడు మణిరత్నం


రాజమహేంద్రవరం రూరల్: లాలాచెరువులోని నూరాని మసీదులోని మౌజన్ మహ్మద్ ఫరూఖ్(61) హత్యకేసులో నిందితుడు మణిరత్నం అలియాస్ మణిని సోమవారం రాత్రి రాజమహేంద్రవరం తరలించారు. అతడిని మంగళవారం పోలీస్‌గెస్ట్‌హౌస్‌లో రాజమహేంద్రవరం అర్బన్ పోలీసులతో పాటు అనంతపురం పోలీసులు తమదైన శైలిలో విచారిస్తున్నారు. మణిని సోమవారం ప్రకాశం జిల్లా ఉలవపాడులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మణి బొమ్మూరులోని తన సోదరుడు ఇంటికి వచ్చి స్థానికంగా చోరీలకు పాల్పడినట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈనెల 28న మద్యం మత్తులో సమీపంలో నిర్మాణంలో ఉన్న గృహం వద్ద దుద్దుకర్రను తీసుకుని మసీదులో చొరబడ్డాడు. డిబ్బీలో డబ్బులు దోచుకునేందుకు ప్రయత్నించగా మౌజన్ ఫరూక్ అడ్డుపడ్డాడని, దీంతో అతడిని కిరాతకంగా హత్య చేసినట్టు విచారణలో తేలింది. హత్య చేసిన తరువాత డిబ్బీలోని డబ్బులు తీసుకుని పోలీసులకు ఆధారాలు దొరకకుండా దుస్తులను కాల్చిబూడిద చేసి వచ్చేలా ఏపీ మిషన్ వద్ద ఉంచినట్టు తెలిసింది. కిరాతకుడైన మణి ప్రార్థనామందిరాల్లో చోరీలకు పాల్పడ తాడని, అడ్డువస్తే హత్య చేసేందుకు కూడా వెనుకాడడని పోలీసుల విచారణలో తేలింది. గతంలో కూడా రెండు హత్యకేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రజా సంకల్ప యాత్ర


Praja Sankalpa Yaatra


అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..



బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు




అలుపెరు... అడుగ...

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్య...

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్‌ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య ...

“నేను పుట్టు గుడ్డివాడిని. జ... కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న... తెలుసుకున్నా. ఆయన్ను ఎట్లా చూ... సామి గొంతు వింటే సాలనుకున్నా... నాడు. నాతో మాట్లాడినాడు. నా బ... ఇంతకన్నా ఏం కావాలి సామీ..” అ... చెందిన దేశయ్య తన సంతోషాన్ని ... తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్... నేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ... హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు... ఆనందానికి లోనయ్యారు.



...దంపప్పును స్వీకరిస్తూ..



ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు



ధైర్యాన్నిస్తూ..



...గని

...లు

అన్నదాత నవ్వాలి..

కాశీరావు పేటలో జనసేత వెంట నడుస్తున్న రైతన్న



...లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఆనంద హేల



వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం



జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు



ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..



అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..



వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం



జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు



కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం



జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

...సంతోషం!



...నాల బాధల్ని తెలుసు... వస్తా ఉండాడని ...డలేను. కనీసం ఆ ... కానీ అన్న నన్ను తాకి ...గోగులు అడిగినాడు. ...అంటూ వాల్మీకిపురానికి ...వ్యక్తంచేశారు. ఆయన ... పక్కన నిలబడి జన... ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో...కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని

పరిహారం ఇవ్వలేదన్నా



‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

స్థలం అమ్మకం
రాజమండ్రి మోరంపూడి సెంటర్ నుండి 6 కి.మీ దూరంలో ఉన్న పుణ్యక్షేత్రం గ్రామంలో 800 చ॥గ॥లలో షెడ్ మరియు 900 చ॥గ॥లు ఖాళీ స్థలంతో మొత్తం 1700 చ॥గ॥లు 75 HP కరెంట్‌తో గొడౌన్/ఫ్యాక్టరీకి పనికి వచ్చే స్థలం అమ్మకంనకు కలదు.
సెల్ : 9963337777, 7680907629

PLOT FOR SALE

■రాజమండ్రి-కవలగొయ్యి నందు 435 చ॥గ॥ (E&W) రెండు రోడ్లు కలిగి ఉన్న స్థలం, విడిగా గాని మొత్తంగా గాని అమ్మకం. (నో(బ్రోకర్స్) సంప్ర॥ 94408 51377 & 81436 24444 [R-1305]

■రాజధానిలో 200అ॥ సీడ్ యాక్సెస్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరు నందు CRDA అప్రూవల్‌తో అతి తక్కువ ధరలో సులభ వాయిదాలలో ప్లాట్లుమార్కెటింగ్‌సిబ్బందికావలెను9397600348 [G-633]

■కాకినాడ జగన్నాథపురం MSN ఛార్టీస్ దగ్గరలో NH-216 రోడ్ ఆనుకుని మరియు కరప పోలీస్‌స్టేషన్ వెనుక DTCP ఇండ్ల స్థలములు తక్కువ రేట్లకే అమ్మకం. బ్యాంక్‌లోన్ సౌకర్యం. శ్రీ తేజ హౌసింగ్స్, కాకినాడ. సెల్ : 98669 78040, 92466 90817 [R-142]

■కాకినాడ NH-216 రోడ్ ఆనుకుని మట్లపాలెం మహాలక్ష్మినగర్ గేటెడ్ కమ్యూనిటీ DTCPమెగా లే అవుట్ నందు తక్కువ రేట్లకే ఇండ్ల స్థలములు అమ్మకం. బ్యాంక్‌లోన్ సౌకర్యం. శ్రీ తేజ హౌసింగ్స్, కాకినాడ. సెల్ : 92466 90817, 98669 78040 [R-141]

FLAT FOR SALE

■రాజమండ్రి రాజా థియేటర్ వద్ద P&Tకాలనీ నందు అపార్ట్‌మెంట్‌లో 2B/R ఫ్లాట్ అమ్మకం. (నో(బ్రోకర్స్) సంప్ర॥ – 94939 67927 & 92466 57576 [R-1304]

HOUSE FOR SALE

■రాజమండ్రి పరిసర ప్రాంతాలలో ప్రోపర్టీస్ అమ్మబడును. సంప్ర॥ 92466 57576. అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, ఇళ్ళు, స్థలాలు, పొలాలు కొనబడును. సంప్ర॥ శ్రీ గోపాల్ – 94939 67927 [R-1242]

LAND FOR SALE

■రావులపాలెం మండలం ఈతకోట నుండి గంటి వెళ్లే రోడ్డులో రోడ్డుకు చేర్చి 3 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. Cont : 90008 35186. [R-980513]

WANTED LANDS

■స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]

Services

లీజుకు కావలెను

■Ten Tyres Rockbody 2014-17 Tippers-6, 6 Units 2016-17 Model-5 Tippers Earthwork కి, 200 మిషన్లు లీజుకి కావలెను. సెల్ : 96427 71999, 82971 39999. [R-154]

BUSINESS OFFER



■సువర్ణావకాశం!! కొద్దిపాటి పెట్టుబడితో, ఎటువంటి రిస్క్ లేకుండా అతి తక్కువ సమయంలో మంచి ఆదాయావకాశం. సంప్ర॥ 87907 52331. [R-11045]

GOLD FINANCE



■బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జేస్. సంప్ర: 8790624566 [C-884000]

■బ్యాంకులు, ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-90]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

HEALTH CARE



WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-15094]

AYURVEDIC

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-684406]

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

మద్యపానం మానేయడం ఎలా?

■ మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి, తగ్గడానికి, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి: మెట్రోలాడ్జి, ఆర్.టి.సి.బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3,17 తేదీల్లో, కాకినాడ : శ్రీ రామప్పలాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 4, 18 తేదీల్లో మందులు. [V- 630]

EDUCATION

■ D.Ed. (2017-19) batch Regular. A few Seats available. Pz. Cont : K.S. Reddy M.A., M.A., M.Ed., Cell : 99898 02489 [R-857961]

Wanted

■మార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : Any Degree, Exp : 0-2 y జీతం : 15000 రూ. ✆ 8501800808 [R-857933]

■ప్రయివేట్ బ్యాంకులలో మరియు ప్రముఖ ఆర్థిక సంస్థలో, ఫైనాన్స్ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశములు కలవు. వయస్సు : 18–35 సం॥లు. అర్హత : ఇంటర్ to పి.జి. సెల్ : 76599 26030 [R-144]

■RJYలో హాస్టల్‌లో పనిచేయుటకు ఏ బాదరబందీ లేని స్త్రీ వార్డెన్లు, వంట మనుషులు కావలెను. జీతం + వసతి + భోజనం. ఎర్త్ ఇన్ యాక్షన్. H.No.107, మున్సిపల్ కాలని, 73860 96289 [R-11004]

■నిడదవోలులోని మానసిక వికలాంగుల పాఠశాలలో పనిచేయుటకు వార్డెన్స్ (స్త్రీలు) టీచర్స్, ఆయాలు అడ్మినిస్ట్రేటర్ కావలెను. సంప్ర : 94933 08199, 6281704979. [P- 5348]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695926]

■ ఇండస్ట్రియల్ యందు పర్మినెంట్‌గా చేయుటకు ITI, డిప్లమా, B.Tech, డిగ్రీ (ALL) స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 20వేలు. సంప్ర: 7036288337. [M-598513]

■కాకినాడ పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు హౌస్ కీపింగ్ కావలెను. PF+ESI సదుపాయం కలదు. 83338 71236, 70134 06689. [R-857942]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టీంలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్-52, ట్రాలి సూ॥వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌ఛార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/– బోనస్ 2 వేలు రూం+బో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■Rajahmundryలో Master Minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June 2018. Qualification: Inter/ Degree. Two Wheelar Must. Salary: 10000/- to 12000/-+ Petrol Allowance ఇవ్వబడును. సంప్రదించండి. Cell: 92487 33370 [G-1018]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

టీడీపీ

- ప్రత్తిపాడు టీడీపీలో ముదురుతున్న వివాదం
- వరుపుల, పర్వత మధ్య పెరుగుతున్న అగాధం



చంద్రబాబుతో పర్వత కుటుంబీకులు

ఏలేశ్వరం (ప్రత్తిపాడు): ముందుకు వచ్చిన చెవులు కన్నా వెనుక వచ్చిన కొమ్ములు వాడి అన్నట్టుగా నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి ఉందని ఆ పార్టీశ్రేణులే విస్తుపోతున్నాయి. టీడీపీకి మొదటి నుంచి వెన్నుదన్నుగా నిలిచిన పర్వత కుటుంబాన్ని వదిలి సొంతపార్టీని వెన్నుపోటు పొడిచి అధికారం కోసం పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు వైపు అధిష్టానం మొగ్గు చూపుతుండడంపై తెలుగు తమ్ముళ్లకు గుర్రుగా ఉన్నారు. టీడీపీకి కష్టకాలంలో వెన్నంటి ఉండి తమ కుటుంబంలో ముగ్గురు ఎమ్మెల్యేలుగా నెగ్గిన తమను పక్కన పెట్టడం పర్వత కుటుంబానికి మింగుడుపడడం లేదు. దీనికి తోడు ఎమ్మెల్యే వరుపుల పార్టీలోని ఫిరాయించిన నుంచి చాపకింద నీరులా పర్వత వర్గీయులను వేధిస్తుండడంతో పాటు అంతగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఇబ్బందికరంగా మారింది. మాజీ ఎమ్మెల్యే పర్వత చిట్టిబాబు మరణించినప్పుడు పార్టీలో కీలకంగా వ్యవహరించేందుకు ఆయన సోదరుడు రాజబాబుకు బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేశారు. తీరా ఎమ్మెల్యే వరుపుల పార్టీ ఫిరాయించడంతో పర్వత కుటుంబం వెనుకబడిపోయింది. అప్పట్లో రాజబాబు సతీమణి జానకీదేవిని రంగంలోకి దింపుతున్నారని పుకార్లు వచ్చాయి. పర్వత కుటుంబంలో తొలిసారిగా మహిళ అయిన పర్వత బాపనమ్మ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆమె వారసత్వం జానకీదేవి అందిపుచ్చుకుంటుందని వార్తలు వచ్చాయి. తీరా ఎమ్మెల్యే పార్టీ ఫిరాయించడంతో పరిస్థితి మొత్తం తలకిందులైంది.

చంద్రబాబు వద్ద పంచాయితీ

ఇటీవల ఎమ్మెల్యే వరుపులకు పర్వత వర్గం దూరంగా ఉండడంతో పాటు తమకు పట్టున్న రౌతులపూడి, శంఖవరం మండలాల్లో తమవర్గీయులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. దీనిపై గుర్రుగా ఉన్న ఎమ్మెల్యే పార్టీ అధినేత చంద్రబాబు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు పిలుపు మేరకు పర్వత రాజబాబు ఆయన సతీమణి జానకీదేవి, మాజీ ఎమ్మెల్యే బాపనమ్మ డిసెంబర్ మొదటి వారంలో అమరావతిలో సీఎంను కలుసుకున్నారు. ఎమ్మెల్యేతో తగదాలు వద్దని రాబోయే రోజుల్లో పార్టీలో ప్రముఖ స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి. దీంతో వరుపులకు మింగుపడని పరిస్థితి నెలకొందని ఆయన వర్గీయులు వాపోతున్నారు. ప్రస్తుతం రాబోయే ఎన్నికల్లో టిక్కెట్ తాత మనవళ్లైనా ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, డీసీసీబీచైర్మన్ వరుపుల రాజా ఇద్దరిలో ఎవ్వరిదో తెలియక వారిలో వారు అంతర్గతంగా పోటీపడుతుంటే పర్వత వర్గానికి చంద్రబాబు భరోసా ఇవ్వడం ఆ పార్టీలో గందరగోళం పరిస్థితి సృష్టించింది. రాబోయే రోజుల్లో ముగ్గురిలో ఎవరిది పైచేయి అవుతుందో, ఎవ్వరితో ఉండాలో తెలియక తెలుగు తమ్ముళ్ల అయోమయానికి గురవుతుండడం కొసమెరుపు.

ఆశ్రమానికి నిధుల కోసం ప్రయత్నిస్తాం

జిల్లా చైల్డ్ వెల్‌ఫేర్ కమిటీ మెంబర్ బాలు



ఆశ్రమంలో షార్ట్ స్టే హోంలో మహిళలతో మాట్లాడుతున్న దృశ్యం

సీతానగరం (రాజానగరం): స్థానిక కస్తూర్బాగాంధీ ఆశ్రమానికి నిధుల కోసం ప్రయత్నిస్తామని జిల్లా చైల్డ్ వెల్‌ఫేర్ కమిటీ మెంబర్ బాలు అక్కిస తెలిపారు. మంగళవారం జిల్లా చైల్డ్ వెల్‌ఫేర్ కమిటి మెంబరు బాలు, సెంట్రల్ ఆఫ్ రైట్స్ వైస్ చైర్మన్ మేడా రాము, సొసైటీ ఫర్ ఫాస్ట్ జస్టిస్ జిల్లా ప్రెసిడెంట్ సూరెడ్డి శివకుమార్‌లు కస్తుర్బాగాంధీ ఆశ్రమాన్ని పరిశీలించారు. అలాగే షార్ట్ స్టే హోమ్‌లో మహిళలతో మాట్లాడారు. స్టే హోమ్ నిర్వాహణ నిధులు లేకపోవడంతో భారమైందని, దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని ఆశ్రమ సిబ్బంది తెలిపారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆశ్రమంలో షార్ట్ స్టే హోమ్‌లో 30 మంది ఉన్నారని, వారిలో 20 మంది ఆశ్రమంలో ఉన్నారని తెలిపారు. దీనికి సంబంధించిన నిధులు డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ నుంచి రావాల్సి ఉంటే ఎందుకు రాలేదని వారికి నోటీసులు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నుంచి రావాల్సి ఉంటే వారికి తెలియపర్చి నిధులు రాబట్టడానికి కృషి చేస్తామని వివరించారు. అలాగే ఫండ్స్ రాకపోవడానికి కారణాలు ఏంటనే దానిపై విచారిస్తామన్నారు. ఆశ్రమంలో భోజనాలు లేక పస్తులు ఉండటం చైల్డ్ వెల్ఫేర్ హక్కులకు భంగం అని దీనిపై తగు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు .

ఆత్రేయపురంలో ఆర్‌ఎక్స్ 100 సినీ సందడి



హీరో, హీరోయిన్లపై ఓ సన్నివేశం



చిత్రీకరణలో పాల్గొన్న ఇతర నటులు

ఆత్రేయపురం: కార్తికేయ క్రియేటివ్ వర్క్స్ సరస్వతి శుక్ల సమర్పణలో రూపొందిస్తున్న చలన చిత్ర నిర్మాణం ఆత్రేయపురంలో శరవేగంగా రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి డైరెక్టరుగా ఆత్రేయపురం గ్రామానికి చెందిన అజయ్ భూపతి వేగేశ్న ఆధ్వర్యంలో గోదావరి అందాలను చిత్రీకరిస్తున్నారు. రామ్ గోపాల్ వర్మ స్కూల్ నుంచి మరో క్రియేటివ్ డైరెక్టరు అంజయ్ భూపతి డైరెక్టరుగా ఆర్‌హెక్స్–100 అనే చిత్రాన్ని శరవేగంగా నిర్మితమవుతోంది. దాదాపు మొదటి షెడ్యూలు పూర్తి కావస్తుంది. ఈ చిత్రం మొదటి లుక్కు అందర్నీ విశేషంగా అలరించనుంది. అజయ్ భూపతి చిన్నతనం నుంచి చిత్ర నిర్మాణంలోనే ఉన్నారు. ఈయన రామగోపాల్ వర్మ దగ్గర కిల్లర్ వీరప్పన్ వంటి పలు చిత్రాలకు సహాయ దర్శకునిగా పని చేసి ప్రశంసలు పొందారు. ఈ చిత్రాన్ని లొల్ల లాకులు, పురాతన గృహాలు, అందమైన దృశ్యాలను చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి నటీనటులుగా కార్తికేయ, పాయల్ రాజ్‌పుత్, రావు రమేష్ , రాంకీ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాతగా అశోక్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. సినిమా అటోగ్రఫీ రామ్, ఎడిటర్ కేవెల్ ప్రవీణ్, సంగీతం చైతన్య ప్రభాకర్, ఆర్ట్ డైరెక్టరుగా రఘు కులకర్ణి వ్యవహరిస్తున్నారు.



తమ రేషన్‌కార్డు వచ్చిందా? రాలేదా? తెలుసుకునేందుకు రాజమహేంద్రవరం అర్బన్‌ తహసీల్దార్‌ కార్యాలయం వద్ద బారులు తీరిన దరఖాస్తుదారులు

మాకు రేషన్‌ కార్డు వచ్చిందా..?

రేషన్‌కార్డు వచ్చిందో? రాలేదో? చెప్పడంలేదు

గత ఏడాది రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాం. మా తల్లిదండ్రుల కార్డులో మేము ఉన్నామని తిరస్కరించారు. ఈ సారి అందులో మా పేర్లు తొలగించుకుని దరఖాస్తు చేసుకున్నాం. ఈ రోజు వస్తుందనుకుంటే ఏ విషయం చెప్పడంలేదు. జాబితా ఏమీ రాలేదని అధికారులు చెబుతున్నారు. అసలు విషయం తెలుసుకుందామని తహసీల్దార్‌ కార్యాలయానికి వచ్చాం.

– ఎం.కల్యాణి, 6వ డివిజన్, రాజమహేంద్రవరం

పరిశీలించి పరిష్కరిస్తాం..

ఏ డివిజన్‌కు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, మంజూరు అయిన దరఖాస్తులు, తిరస్కరించినవి కారణాలతో కూడిన జాబితా సోమవారం రాత్రి అన్ని డివిజన్లకు పంపించాం. సమస్య ఎక్కడ వచ్చిందో పరిశీలించి పరిష్కరిస్తాం. ఒకే డోర్‌ నంబర్‌పై దరఖాస్తు చేస్తే రేషన్‌కార్డు రాదు. ఇప్పటికే వేరే కార్డులో సభ్యులుగా ఉన్నా పెండింగ్‌లో ఉంటుంది. వివాహం జరిగి తాజాగా దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత మేరకు కార్డు మంజూరవుతుంది.

– సాయికాంత్‌వర్మ, ఐఏఎస్, సబ్‌కలెక్టర్, రాజమహేంద్రవరం

- తహసీల్దార్‌ కార్యాలయాలకు దరఖాస్తుదారుల పరుగులు
- జన్మభూమి సభల్లో వివరాలు వెల్లడించని అధికారులు
- జిల్లాలో 33,028 దరఖాస్తులు పెండింగ్‌
- వచ్చిన దరఖాస్తులు 38,791
- తిరస్కరించినవి 1,578, మిగిలింది: 4,185
- వాస్తవానికి భిన్నంగా అధికారుల సమాచారం

సాక్షి, రాజమహేంద్రవరం: ఏళ్ల తరబడి రేషన్‌కార్డు కోసం ఎదురు చూసి ఏడాది కిందట దరఖాస్తు చేసుకున్న అర్హులకు జన్మభూమి సభల్లో రిక్తహస్తమే మిగిలింది. దరఖాస్తు సమయంలో జన్మభూమి సభల్లో కొత్త కార్డులు ఇస్తామని యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు చెప్పిన సమాచారంతో ఆశగా మంగళవారం నుంచి ప్రారంభమైన జన్మభూమి సభలకు వెళ్లిన వారికి.. కార్డు రావడం పక్కన పెడితే, అసలు తమకు కార్డు వచ్చిందో? రాలేదో? అన్న సమాచారం కూడా తెలియక తికమక పడ్డారు. జాబితా రాలేదని, మీకు కార్డు వచ్చి ఉండచ్చని అక్కడి అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పిన సమాచారంలో అసలు విషయం తెలుసుకునేందుకు తహసీల్దార్‌ కార్యాలయాలకు పరుగులు పెట్టారు. ఇలా వచ్చిన రేషన్‌కార్డు దరఖాస్తుదారులతో తహసీల్దార్‌ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. పంచాయతీలు, వార్డుల వారీగా జరిగిన జన్మభూమి సభల్లో ఆయా వార్డుల్లో ఎంతమంది నూతనంగా రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు? ఎంతమందికి వచ్చాయి? ఎన్ని దరఖాస్తులు తిరస్కరించారు? కారణాలు? పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని? అన్న వివరాలతో కూడిన సమాచారం అధికారుల వద్ద లేదు. మొక్కుబడిగా మూడు కార్డులు తెచ్చి నేతలతో ఇప్పిస్తూ ఫొటోలు తీయిస్తున్నారు. సభ ప్రారంభమైన తర్వాత సీఎం చంద్రబాబు పంపిన సందేశం వినిపించిన తర్వాత స్థానిక నేతలు ప్రసంగించి వెళ్లిపోతున్నారు. తాము వేరే కార్యక్రమానికి హాజరు కావాలని, అధికారులు ఇక్కడే ఉంటారని, సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లాలంటూ చెప్పి వెళ్లిపోతున్నారు.

అధికారులు చెప్పింది ఇదీ..

ఈ ఏడాది నిర్ణీత వ్యవధిలోపు జిల్లాలో రేషన్‌ కార్డు కావాలంటూ 38,791 మంది దరఖాస్తు చేసుకున్నారు. రేషన్‌కార్డు అర్హత మార్గదర్శకాల ఆధారంగా దరఖాస్తులను రెండు రకాలుగా వర్గీకరించారు. అత్యంత అర్హులు, అర్హులుగా విభజించారు. అత్యంత అర్హులు 2,206, అర్హులు 11,330 మందికి వెరసి 13,536 మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. ఈ కార్డులు ఇప్పటికే ప్రింట్‌ అయి తహసీల్దార్‌ కార్యాలయాలకు చేరుకున్నాయని చెప్పారు. మొత్తం దరఖాస్తుల్లో 1578 తిరస్కరించారు. కుటుంబ సభ్యుల రేషన్‌కార్డులో సభ్యులుగా ఉన్న 23,677 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచామని తెలిపారు.

వాస్తవాలు ఇవీ..

అధికారులు చెప్పిన సమాచారానికి, మంగళవారం జన్మభూమి నిర్వహణ తీరుకి ఎక్కడా పొంతన లేదు. నేషనల్‌ ఇన్ఫర్మేషన్‌ సెంటర్‌ వెబ్‌సైట్‌ సమాచారం ప్రకారం కొత్త కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులు 38,791లో 33,028 దరఖాస్తులు ఇప్పటికే తమ కుటుంబ కార్డుల్లో సభ్యులుగా ఉండడంతో పెండింగ్‌లో ఉంచారు. మరో 1578 దరఖాస్తులను అనర్హులుగా తేల్చి తిరస్కరించారు. ఇక మిగిలింది 4,185 దరఖాస్తులే. అయితే అధికారులు మాత్రం 13,536 మందిని అర్హులు, అత్యంత అర్హులుగా తేల్చి వారి కార్డులు ప్రింట్‌ తీసి తహసీల్దార్‌ కార్యాలయాలకు పంపామని చెప్పడం గమనార్హం. వాస్తవ విరుద్ధంగా, ఎలాంటి సమాచారం లేకుండా నిర్వహిస్తున్న జన్మభూమి సభలతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. అసలు విషయం తెలుసుకుని అడుగుదామనే లోపు అక్కడ అధికారులు తప్ప ప్రజా ప్రతినిధులు ఉండడం లేదు.

భూముల పరిరక్షణకు చర్యలు

దేవాదాయశాఖ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్‌ రమేష్‌బాబు



విలేకరులతో మాట్లాడుతున్న రమేష్‌బాబు

గొడ్డటిపాలెం(కరప): దేవాదాయశాఖకు చెందిన భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఆ శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్‌ డీఎల్‌వీ రమేష్‌బాబు తెలిపారు. కరప మండలం గొడ్డటిపాలెంలో మంగళవారం జరిగిన జన్మభూమి–మాఊరు గ్రామసభకు వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామసభల్లో పాల్గొనేందుకు దేవాదాయశాఖకు సంబంధించి ఒక ప్రత్యేకాధికారిని నియమించామన్నారు. దేవస్థానం భూములు ఎవరి స్వాధీనంలో ఉన్నా, ఎవరివైనా దేవస్థానం భూముల్లో కలిసిపోయినా గ్రామసభల్లో ఫిర్యాదు చేస్తే, సర్వే చేయించి సదరు భూములు విడిపిస్తామన్నారు. దేవాదాయశాఖకు సంబంధించిన భూముల సర్వే నంబర్లు ఇచ్చి, క్రయ విక్రయాలు జరగకుండా రిజిస్ట్రార్‌ కార్యాలయంలో బ్లాక్‌ చేశామన్నారు. ఒకే సర్వే నంబరుతో ఉన్న భూములు దేవస్థానానికి, ప్రైవేటు వ్యక్తులకు కలిపి ఉండటం వల్ల, అవి సబ్‌ డివిజన్‌కాక ఈ సమస్య వచ్చిందన్నారు. ఇటువంటివి జిల్లావ్యాప్తంగా 120 కేసులు రాగా వాటిని పరిశీలించి 71 కేసులకు ఎన్‌ఓసీ (నోఅబ్జెక్షన్‌ సర్టిఫికెట్‌) ఇచ్చామన్నారు. జిల్లాలో దేవస్థానం భూములు 32,868 ఎకరాలు ఉన్నాయన్నారు. ద్రాక్షారామలో ఒకే సర్వేనంబరు(262/1)లో 65 ఎకరాలుండగా అందులో తమశాఖకు చెందిన భూమి 2.68 ఎకరాలు ఉందన్నారు. గ్రామస్తుల వినతిమేరకు సర్వే చేయించి, సబ్‌డివిజన్‌ చేయించి దేవస్థానానికి స.నం 5/55 గా నిర్ణయించడంతో అక్కడ సమస్య పరిష్కారం కావడంతో క్రయ, విక్రయాలు జరుగుతున్నాయన్నారు.

22 మండలాల్లో దివ్యదర్శనం పూర్తి

బడుగు,బలహీన, వెనుకబడిన వర్గాలవారిలోని హిందువులకు ఉచితంగా 10 పుణ్యక్షేత్రాల్లో స్వామివార్ల దర్శనం కల్పించేందుకు తలపెట్టిన దివ్య దర్శనం జిల్లాలో ఇంతవరకు 22 మండలాల్లో పూర్తిచేశామన్నారు. ప్రతి మండలానికి 4 బస్సుల ద్వారా (ఒక్కోబస్సుకు 45 మంది) భక్తులను తీసుకెళ్లి దివ్యదర్శనం చేయించి, తిరిగి వారి స్వస్థలాలకు చేరుస్తామన్నారు. 10 సంవత్సరాలు పైబడి 70 ఏళ్లలోపు వయసున్నవారిని తీసుకెళుతున్నట్టు చెప్పారు. ఫిబ్రవరి నెల మొదటివారంలో కరప మండలం నుంచి దివ్యదర్శనానికి తీసుకువెళతామన్నారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్‌ దేగల సతీష్‌కుమార్‌ పాల్గొన్నారు.

జూనియర్‌ డాక్టర్ల సంఘం సమ్మె

మెడికల్‌ కమిషన్‌ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ



జీజీహెచ్‌లో ఆందోళన నిర్వహిస్తున్న జూనియర్‌ డాక్టర్లు

కాకినాడ రూరల్‌: మెడికల్‌ కౌన్సిల్‌ ఆఫ్‌ ఇండియా స్థానంలో ప్రవేశపెట్టదలచిన నేషనల్‌ మెడికల్‌ కమిషన్‌ బిల్లుకు వ్యతిరేకంగా మంగళవారం కాకినాడ రంగరాయ వైద్యశాల ఏపీ జూనియర్‌ డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో కాకినాడ జనరల్‌ ఆసుపత్రి వద్ద సమ్మె చేపట్టారు. ఆల్‌ ఇండియా మెడికల్‌ స్టూడెంట్స్‌ అసోసియేషన్, ఇండియన్‌ మెడికల్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఒకరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా దీనిని నిర్వహించారు. జూనియర్‌ డాక్టర్లు జీజీహెచ్‌ నుంచి బాలాజీచెరువు సెంటర్‌ వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టదలచిన బిల్లు వల్ల వైద్య విద్యకు, ప్రజారోగ్యానికి నష్టం చేకూర్చే విధంగా ఉన్నందున దీన్ని వ్యతిరేకిస్తున్నట్టు ఆందోళనకారులు వివరించారు. ఈ కమిషన్‌లో సభ్యులుగా వైద్య విద్యపై కనీస అవగాహనలేని రాజకీయ నాయకులు, ఇతరేతరులు మెజారిటీ సభ్యులుగా ఉన్నారన్నారు. ప్రైవేటు మెడికల్‌ కాలేజీల్లో ఫీజు నిర్ణయాధికారం వాటి యాజమాన్యం చేతిలోనే ఈ బిల్లు పెడుతుందని, తత్ఫలితంగా వైద్య విద్య సామాన్యులకు ఒక కలగానే మిగిలిపోవడమే కాకుండా భవిష్యత్తులో ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలోపతి వైద్యంపై పూర్తిస్థాయిలో అవగాహన లేని ఆయుష్‌ వైద్యులను ఒక సంవత్సరం బ్రిడ్జి కోర్సు ద్వారా అలోపతి ప్రాక్టీసుకు అనుమతించడం ప్రజారోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతుందని జూనియర్‌ డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 36కు పైగా పరీక్షల్లో ఉత్తీర్ణులై బయటకు వస్తున్న ఎంబీబీఎస్‌ వైద్యులకు ఎటువంటి ప్రయోజనం లేని ఎగ్జిట్‌ ఎగ్జామ్స్‌ పెట్టడం అర్థరహితమన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లును మరోసారి పరిశీలించి వైద్యవిద్య, ప్రజారోగ్య పరిరక్షణకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిశీలించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని జూనియర్‌ డాక్టర్లు హెచ్చరించారు.

రెవెన్యూపుంత నివాసితుల ఆందోళన

కాకినాడ రూరల్‌: రాజమహేంద్రవరం ఇందిరా సత్యనగర్‌ రెవెన్యూ పుంతకు చెందిన నివాసితులను రోడ్డు విస్తరణ కార్యక్రమం దృష్ట్యా మున్సిపల్‌ కమిషనర్‌ ఖాళీ చేయించే ప్రయత్నాలను విరమించుకోవాలంటూ ఆ ప్రాంతవాసులు మంగళవారం కలెక్టరేట్‌ ఎదుట ఆందోళనకు దిగారు. యాభై ఏళ్లుగా నివాసముంటున్నామని, అప్పటి నుంచి రామదాసుపేట పంచాయతీకి, తరువాత మున్సిపల్‌ కార్పొరేషన్‌కు ఇంటి పన్నులు చెల్లిస్తున్నామన్నారు. మున్సిపల్‌ అధికారులు తీసుకున్న నిర్ణయంతో పేదలు రోడ్డున పడుతున్నారని, తక్షణం తమకు న్యాయం చేయాలంటూ గత 22 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నా ఇటు అధికారులుగాని, అటు ప్రజాప్రతినిధులుగాని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆందోళనను కలెక్టర్‌కు విన్నవించుకునేందుకు కలెక్టరేట్‌కు వచ్చి ఆందోళన చేపట్టినట్టు బాధితులు వివరించారు. ఈ విషయమై తమ కాలనీకి చెందిన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2005లో లోకాయుక్తను ఆశ్రయించామని, 2007లో లోకాయుక్త వారు ఆక్రమణదారులను గుర్తించి నివాసాలు కల్పించాలని ఆర్డీవోకు ఆదేశాలిచ్చారని బాధితులు వివరించారు. దీనిపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో మళ్లీ హైకోర్టులో రిట్‌ పిటిషన్‌ వేసినట్టు తెలిపారు. 2007లో అప్పటి కౌన్సిల్‌ మాస్టర్‌ ప్లాన్‌లో ఉన్న ఆర్‌ఎస్‌ నెంబర్‌ 89, 90లో చూపిన పుంత ప్లాన్‌ 80 అడుగుల ప్లాన్‌ రోడ్డును తొలగించడానికి, పుంతలో ఆక్రమణదారులకు పట్టాలు మంజూరు చేసే నిమిత్తం లే–అవుట్‌లో 80 అడుగుల రోడ్డును 40 అడుగులకు తగ్గించామని ఆందోళనకారులు వివరించారు. ఇప్పుడు పుంతను ఖాళీ చేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తక్షణం ఈ ప్రతిపాదనను విరమించుకోవాలంటూ డిమాండ్‌ చేశారు. ఈ ఆందోళనకు హరిక, ఎంపీ రాజగోపాల్, ఎంవీ శ్రీనివాస్, పంపన రామకృష్ణ తదితరులు నాయకత్వం వహించారు.



కలెక్టరేట్‌ వద్ద ఆందోళన చేస్తున్న రాజమహేంద్రవరం ఇందిరా సత్యనగర్‌ రెవెన్యూ పుంతకు చెందిన నివాసితులు

5న ప్రత్యేక జాబ్ మేళా

కోటగుమ్మం: ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఈ నెల 5న ప్రత్యేకంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లూరి బాబూ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ సహకారంతో వికాస ఆధ్వర్యంలో నన్నయ విశ్వవిద్యాలయం ఆవరణలో ఆ రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జాబ్‌మేళా ప్రారంభమవుతుందన్నారు. 30 కార్పొరేట్ కంపెనీలు 2 వేల ఉద్యోగాలు కల్పిస్తాయని తెలిపారు.

క్రమబద్ధీకరణ గడువు పెంపు

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో భవనాలు, స్థలాల క్రమబద్ధీకరణకు మార్చి 31వ తేదీ వరకు గడువు పెంచినట్లు కమిషనర్ విజయ రామరాజు మంగళవారం ప్రకటించారు. డిసెంబరు 31వ తేదీతో గడువు పూర్తయ్యిందని, మార్చి వరకూ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. క్రమబద్ధీకరణకు గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే అర్హులన్నారు.

క్రైం కార్నర్

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

రాజమహేంద్రవరం క్రైం: రాజమహేంద్రవరం సీటీఆర్ఐ సమీపంలోని పనసచెట్టు సెంటర్‌కు చెందిన కొప్పల రాగలింగేశ్వరరావు (39) కారు డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా ఫైల్స్ వ్యాధితో బాధపడుతూ పనిలోకి వెళ్లలేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. కుటుంబం గడవడం కష్టంగా మారడంతో మనస్థాపానికి గురై మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. త్రీటౌన్ ఎస్సై వి.వెంకటరావు కేసు నమోదు చేశారు.


కట్నం వేధింపులపై ఫిర్యాదు

ముమ్మిడివరానికి చెందిన గొనిమడతల వెంకట రామయ్యతో రాజమహేంద్రవరం లలితానగర్‌కు చెందిన వెంకట సాయిసత్యకు వివాహమైంది. అయితే కట్నం వేధింపుల నేపథ్యంలో సాయిసత్య తన పుట్టింటికి వచ్చేసింది. ఈ నేపథ్యంలో భార్యను కాపురానికి పంపించాలని డిసెంబర్ 22న వెంకటరామయ్య తన అత్తవారి ఇంటికి వచ్చి అడిగాడు. ఈ నేపథ్యంలో జరిగిన ఘర్షణలో భార్యపైనా, బావమరిది తాడి శ్రీరామ మోహనరావుపైనా దాడి చేశాడు. వారికి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

యువకుడి అదృశ్యం

రాజమహేంద్రవరం వెంకటేశ్వరనగర్‌కు చెందిన గుబ్బల హరీష్ ఎంబీఏ చదివాడు. లాలా చెరువు వద్దగల బెస్ట్‌ప్రైస్‌లో పని చేస్తున్నాడు. తల్లిదండ్రులు మృతి చెందడంతో అక్క నీలిమతో కలిసి వెంకటేశ్వర నగర్‌లో జీవిస్తున్నాడు. డిసెంబర్ 7వ తేదీన డ్యూటీకి వెళ్లిన హరీష్ తిరిగి రాలేదు. ఈ మేరకు అతడి అక్క నీలిమ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సాక్షి.. సినిమా



శ్యామల :	మళ్లీరావా
కుమారి :	ఎంసిఎ
అనుశ్రీ :	ఒక్కక్షణం
రంభ :	2 కంట్రీస్
ఊర్వశి :	మళ్లీరావా
మేనక :	జుమంజి
గీతా అప్సర :	ఎంసిఎ
అశోక :	ఎంసిఎ
స్వామి :	హలో
సూర్య :	ఒక్కక్షణం
సూర్యమినీ :	జుమంజి
నాగదేవి :	ఎంసిఎ
శివజ్యోతి :	2 కంట్రీస్
రాజా :	ఎంసీఏ

నామవరం

వీఎస్ మహల్ :	ఎంసిఎ

ధవళేశ్వరం

మురళీకృష్ణ :	హలో

కడియం

వెంకటసూర్య :	ఎంసిఎ
విజయ :	ఒక్కక్షణం

ఆదిత్యలో తెలుగింటి అమ్మాయి



ముగ్గులు పెడుతున్న విద్యార్థినులు



ఆదిత్య కళాశాలలో సంక్రాంతి సంబరాలు

- ముందే వచ్చిన సంక్రాంతి
- సంప్రదాయ వేషధారణలో విద్యార్థినులు

రాజమహేంద్రవరం కల్చరల్: పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు, సీసీసీ చానల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో యాంకర్ చోటు నిర్వహణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సంప్రదాయ వేషధారణలో విద్యార్థినులు భోగిమంటలు, గొబ్బెమ్మలకు పూజలు, హరిదాసు కీర్తనలు తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



'తెలుగింటి అమ్మాయి'ని సత్కరిస్తున్న ఎస్పీ గంగిరెడ్డి, పంతం కొండలరావు

ముత్యాల ముగ్గులను తీర్చిదిద్దారు. విద్యార్థినులకు 'తెలుగింటి అమ్మాయి' పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు మాట్లాడుతూ పండుగ సంబరాలతో ఆత్మీయతానురాగాలను రాగాలను పెంచుకోవాలని కోరారు. ఆదిత్య విద్యాసంస్థల సంచాలకుడు ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలలో ఉంటూ, రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పంతం కొండలరావు అభినందనీయులన్నారు. తెలుగింటి అమ్మాయి పోటీలలో విజేతలను సత్కరించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేసీ సాగర్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ ఫణికుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేద దేవాంగులకు ఉచిత వైద్యసేవలు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బొమ్మన రాజకుమార్ తదితరులు

రాజమహేంద్రవరం కల్చరల్: పేద దేవాంగులకు ఉచితంగా వైద్యసేవలు అందించడానికి జాంపేట ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణమండపంలోని దేవాంగ ప్రజావైద్యశాలలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నగర దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణమూర్తి తెలిపారు. నూతన ఆంగ్ల సంవత్సరాదికి స్వాగతం చెబుతూ, నగర దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉమా రామలింగేశ్వరస్వామి కల్యాణమండపంలో మంగళవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేద దేవాంగ విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగడానికి చేయూత ఇస్తామన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నగరాధ్యక్షుడు బొమ్మన రాజకుమార్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కేకే సంజీవరావు, గోర్లక్షణపేట దేవాంగ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారుడు పడాల వీరభద్రరావు, కార్పొరేటర్ ద్వారా పార్వతీ సుందరి పాల్గొన్నారు.

మహిళలను రక్షించిన బ్లూ కోట్ మహిళా కానిస్టేబుల్

రాజమహేంద్రవరం క్రైం: వివిధ కారణాలతో గోదావరిలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేసిన మహిళలను త్రీటౌన్ బ్లూ కోట్ మహిళా కానిస్టేబుల్ రక్షించారు. రాజమహేంద్రవరం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూకోట్ కానిస్టేబుల్‌గా కట్టామహాలక్ష్మి పనిచేస్తున్నారు. కనుపురు గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి అనే మహిళ భర్త వేధింపులు తాళలేక మంగళవారం రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన బ్లూ కోట్ కానిస్టేబుల్ మహాలక్ష్మి గోదావరిలో మునిగిపోతున్న మహిళను ఈతకొట్టుకుంటూ వెళ్లి రక్షించారు. అలాగే యానాంకు చెందిన నల్లా దుర్గాదేవి మతిస్థిమితం లేకపోవడంతో పుష్కర ఘాట్ వద్ద గోదావరిలోకి దిగిపోయింది. ఆమెను కూడా మహాలక్ష్మి రక్షించారు. కాగా.. బ్లూకోట్ కానిస్టేబుల్ సేవలను త్రీటౌన్ సీఐ మారుతీ రావు, పోలీసు కానిస్టేబుళ్లు ప్రశంసించారు.

శివనామ స్మరణలేని విద్య నిరర్థకం

త్రిభాషా సహస్రావధాని వద్దిపర్తి పద్మాకర్



రాజమహేంద్ర కల్చరల్: ఓం నమ శ్శివాయతో మన విద్యాభ్యాసం మొదలవుతుంది, శివనామ స్మరణలేని విద్య నిరర్థకమని పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరుకు చెందిన ప్రణవ పీఠాధిపతి, త్రిభాషా సహస్రావధాని వద్దిపర్తి పద్మాకర్ అన్నారు. మంగళవారం కోటిలింగాలపేటలోని కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో ఆయన 'గోదావరీతీరం–శివపూజా విశిష్టత' అనే అంశంపై ప్రసంగించారు. వ్యాస భగవానుడు శివపురాణంలో శివ మహత్మ్యాన్ని విపులంగా వర్ణించాడని గుర్తు చేశారు. అగస్త్యుని పాదస్పర్శతో గోదావరీ పరీవాహక ప్రాంతం ధన్యమైంది, ఆయన సతీ సమేతంగా లక్ష శివలింగాలను ప్రతిష్ఠ చేశారని తెలిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్.వి.ఎస్.సుబ్రహ్మణ్యం వద్దిపర్తి పద్మాకర్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

9 నుంచి ఆర్టీసీలో సమ్మెకు సిద్ధం

ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి చిరంజీవి

రాజమహేంద్రవరం సిటీ: ఆర్టీసీ కార్మికులు పడుతున్న కష్టాలు తొలగించాలని విజ్ఞప్తులు చేసినా ఉన్నతాధికారుల నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా తొమ్మిది డిపోలలో తొమ్మిదో తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు సిద్ధమవుతున్నట్టు ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి చిరంజీవి మంగళవారం ప్రకటించారు. ఆ మేరకు రీజనల్ మేనేజర్ రవికుమార్‌కు నోటీసులు అందజేసినట్టు తెలిపారు. జిల్లాలో చేపట్టనున్న నిరవధిక సమ్మెకు 4, 5 తేదీల్లో రాష్ట్ర నాయకులు జిల్లాలోని తొమ్మిది డిపోల్లో పర్యటించనున్నారన్నారు.

ఎన్ఎంసీ చట్టాన్ని రద్దు చేయాలి

కోటగుమ్మం: తమకు నష్టం కలిగించేలా ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఎంసీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ మంగళవారం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. అనంతరం యూనియన్ సభ్యులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందచేశారు. యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌జియాడీ కృష్ణ మాట్లాడుతూ ఎన్ఎంసీ చట్టం ద్వారా వైద్య రంగానికి రాజకీయ రంగు పులుముతున్నారని, వైద్యాన్ని సామాన్యులకు దూరం చేసే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని విమర్శించారు. కార్యదర్శి రణదీప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపచేయాలి

కోటగుమ్మం: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపచేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు వైరాల అప్పారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. అప్పారావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తమ అధినాయకుడు మందకృష్ణ మాదిగ హైదరాబాద్‌లో చేపట్టిన ఉపవాస దీక్షకు మద్దతుగా తాము రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ నెల 5వ తేదీ వరకూ దీక్షలు చేస్తామన్నారు.

ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలి

దానవాయిపేట: లాలాచెరువు బత్తిన నగర్‌లో దారుణ హత్యకు గురైన ఫరూక్ కేసు విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి ఒక లేఖ రాసినట్టు తెలిపారు. ఫరూక్ కుటుంబానికి రూ.20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు.


ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?

యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\lfloor B = \lfloor B$ (ఉమ్మడి కోణం)

$\lfloor BQP = \lfloor BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90⁰ అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.





జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$

$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$


$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$,

$PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times5\times12 = 30cm^2$


ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times13\times p$

$\Rightarrow \frac{1}{2}\times13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$


= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి
i) pc= ab,
ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\lfloor B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



డీఎస్సీ
ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: **(AP TET - 2015)**

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3)
Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





స్మార్త ఆగమ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభం



స్మార్త ఆగమ పాఠశాల భవనాల సముదాయంలో ఒక భవనం వద్ద మాత్రమే పనులు ప్రారంభమైన దృశ్యం



తగినంత మంది పనివాళ్లు లేక ఇతర భవనాల వద్ద పనులు జరగని వైనం

అన్నవరం (ప్రత్తిపాడు):

అన్నవరం దేవస్థానంలోని సత్యగిరిపై రెండు నెలలుగా నిలిచిపోయిన స్మార్త, ఆగమ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే ఈ నిర్మాణం ఆగిపోవడంతో ఆ నిర్మాణ కూలీలు ఇతర పనుల్లోకి వెళ్లిపోయారు. దీంతో తగినంత మంది కూలీలు లేక అనుకున్నంత వేగంగా ఈ పనులు జరగడం లేదు. స్థానికంగా ఉన్న కొద్దిమంది పనివారితో మాత్రమే ఈ పనులు జరుగుతున్నాయి. దీంతో ఈ పాఠశాల నిర్మాణం మార్చి నెలాఖరుకు కూడా పూర్తవుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పాలకమండలి అభ్యంతరాలతో అక్టోబర్‌లో నిలిచిపోయిన పనులు

ఈ ఆగమ పాఠశాల నిర్మాణం వాస్తుకు విరుద్ధమని, నిర్మాణం కూడా పల్లపు ప్రాంతంలో చేయడంతో వర్షాకాలంలో ముంపునకు గురయ్యే అవకాశం ఉంటుందని దేవస్థానం పాలకమండలి సభ్యులు అభ్యంతరం చెప్పడంతో దీని నిర్మాణం పనులు గత అక్టోబర్ నెల నుంచి నిలిచిపోయిన విషయం విదితమే. ఆ తరువాత దేవాదాయశాఖ సీఈ తదితర అధికారులు వచ్చి ఈ నిర్మాణాలపై పాలక మండలి సభ్యులకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు.

అభ్యంతరాలను నివృత్తి చేసిన కమిషనర్...

దీంతో దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ వైవీ అనూరాధ అక్టోబర్ 26వ తేదీన స్వయంగా దేవస్థానానికి విచ్చేసి ఈ పాఠశాల పనులు పరిశీలించి పాలక మండలి సభ్యులతో సమావేశమై వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వ జీఓ ప్రకారం రూ.2.80 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆ పాఠశాల నిర్మాణం మొదటిదశ పనులు యథావిధిగా జరుగుతాయని ఆమె తేల్చి చెప్పారు. ఇక రెండో దశ నిర్మాణ పనులు చేపట్టాలా వద్దా అనే విషయాన్ని తరువాత పరిశీలిస్తామని పాలకమండలి సభ్యులకు తెలిపారు. ఆగమ పాఠశాల నిర్మాణ పనులను వెంటనే చేపట్టి మూడు నెలల్లోగా పూర్తి చేయాలని ఆమె దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఆ పాఠశాల నిర్మాణ కాంట్రాక్టర్‌కు వెంటనే బిల్లులు చెల్లించాలని కూడా ఆమె ఆదేశించారు.

పనివాళ్లు లేకే ఆలస్యం

కమిషనర్ ఆదేశాలను ఆ పాఠశాల నిర్మాణ కాంట్రాక్టర్‌కు తెలియజేసి వెంటనే పనులు ప్రారంభించాలని దేవస్థానం అధికారులు ఆదేశించారు. ఈ పాఠశాల భవనాల నిర్మాణం పురాతన శైలిలో చేయాల్సినవి కావడంతో ఆ పని తెలిసిన వారు మాత్రమే వచ్చి చేయాలి. ఆ పని చేసే పనివాళ్లు ఇతర పనుల్లోకి వెళ్లి పోవడంతో వెనక్కి రప్పించడం ఇబ్బందిగా మారిందని కాంట్రాక్టర్ చెబుతున్నారని ఇంజినీరింగ్ అధికారులు అంటున్నారు. ఈ సంక్రాంతి వెళ్లాక పూర్తిస్థాయిలో పనులు మొదలవుతాయని తెలిపారు. మొత్తం మీద పాలక మండలి సభ్యుల అభ్యంతరం లేకపోతే ఈ నిర్మాణం గత ఏడాది నవంబరు నెలాఖరుకే పూర్తయ్యేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

- ఇంజినీరింగ్ అధికారులు

జాతీయస్థాయి చెస్ పోటీలకు ద్రాక్షణ్య ఎంపిక



రౌతులపూడి (ప్రత్తిపాడు): విశాఖపట్నంలో ఈ నెల 25వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి అండర్–14 చెస్ చాంపియన్ షిప్ పోటీలకు శంఖవరంలోని ఆదర్శ పాఠశాల ఏడో తరగతి విద్యార్థిని కుడకుల వెంకట ద్రాక్షణ్య ఎంపికైందని ప్రిన్సిపాల్ జి.జ్యోతిలక్ష్మి మంగళవారం తెలిపారు. కాకినాడ నక్షత్ర ఫంక్షన్ హాలులో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈమె ప్రథమ స్థానం కైవసం చేసుకోవడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు చెప్పారు. ఈ విద్యార్థిని ఆమెతోపాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

'జత కలిసే' చిత్రం షూటింగ్ ప్రారంభం



ఓ వస్త్ర దుకాణంలో జరిగిన షూటింగ్‌లో హీరో హీరోయిన్లకు సూచనలిస్తున్న దర్శకుడు సుదర్శన్ రెడ్డి

అమలాపురం టౌన్: గీతా కృష్ణ పతాకంపై రూపొందుతున్న 'జత కలిసే' చిత్రం షూటింగ్ అమలాపురంలోని స్వర్ణ శిఖర షిర్డీ సాయి ఆలయంలో మంగళవారం ప్రారంభమైంది. మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ చిత్రం తాలూకు స్క్రిప్ట్ అందించగా.. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు క్లాప్ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించారు. యువ దర్శకుడు సుదర్శన్ రెడ్డి దర్శకత్వంలో నిర్మాత రమేష్ ఆధ్వర్యంలో ఈ డెమో చిత్రం రూపొందుతోంది. తొలుత చిత్ర స్క్రిప్ట్‌కు షిర్డీసాయి బాబా విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. చిత్రం హీరోగా సూర్య, హీరోయిన్‌గా స్వాతిరెడ్డి నటిస్తున్నారు. పట్టణంలోని ఓ వస్త్ర దుకాణంలో హీరో హీరోయిన్లతో దర్శకుడు సుదర్శన్‌రెడ్డి కొన్ని దృశ్యాలను చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు గునిశెట్టి రమణలాల్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్వీ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పెళ్లి, కుటుంబ కథాంశాలతో చిత్రం సాగుతోందని దర్శకుడు తెలిపారు. చిత్రంలో నటీనటులు గుర్రం రామకృష్ణ, జ్యోతి నాయుడు, మంజులా చౌదరి, కృష్ణవేణి తదితరులు నటిస్తున్నారు.

Praja Sankalpa Yaatra



అలుపెరుగని అడుగులు

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..


బాదంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..


బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం


జగనన్నను కలసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశిరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య సంతోషం!

"నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ.." అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.



పరిహారం ఇవ్వలేదన్నా

"అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు.." అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారిపల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

'సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు' అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

